విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 1, ఆగస్టు 2024 | 8 పేజీలు

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి: కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి జిల్లా అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (గ్రీవిన్స్) హాలులో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో గంగాధర్ గౌడ్, ఏఎస్పీ సుధాకర్‌లతో కలసి అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఈ నెల 15న స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే వేడుకల్లో.. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సంబంధిత

-3లో

అడకత్తెరలో..
వాలెంటీర్లు

- వ్యవస్థ ఉన్నట్టా..! లేనట్టా..!!
- ఎటూతేల్చని కూటమి సర్కార్
- రూ.10 వేల జీతం హామీ నెరవేరేనా..?
- డోలాయమానంలో నిరుద్యోగులు

విశాలాంధ్ర-గాలివీడు:

వలంటీర్ .. రెండు నెలల క్రితం వరకు రాష్ట్రంలో మార్మోగిపోయిన పేరు. ఎన్నికలకు జరగక మునుపు ఎన్నికల ప్రచారంలోనూ.. ఎన్నికల తర్వాత కూడా వలంటీర్లపై అన్ని రాజకీయ పక్షాలలోనూ రసవత్తంగా చర్చ జరిగింది.ఇంతటి సంచలనం సృష్టించిన వాలంటీరు పరిస్థితి ప్రస్తుతం అడకత్తెరలో పోక చెక్కలా తయారైంది. ఎందుకంటే అసలు వాలంటీర్ వ్యవస్థ ఉన్నట్టా.. లేనట్టా.. అనే అనుమానాలు నెలకొన్నాయి.కూటమి సర్కారు ఎటూ తేల్చడం లేదు. ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చినట్లుగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో వలంటీర్ వ్యవస్థ కొనసాగి, జీతం రూ. 10వేల రూపాయలకు పెరుగుతుందా.. అనేది అనుమానాస్పదమే. ఎన్నో ఆశలతో వలంటీర్లుగా చేరిన అనేక మంది నిరుద్యోగుల పరిస్థితి నేడు డోలాయమానంలో పడింది. వలంటీర్ల వ్యవస్థ అడకత్తెరలో పోక చెక్కవలే ఉంది. వ్యవస్థ ఉన్నట్టా లేనట్టా అన్న సందేహాలు బలంగా వినబడుతున్నాయి. ఇదిలా ఉంటే కూటమి సర్కారు మాత్రం ఎటూ తేల్చేలేకపోతోంది.కూటమి ప్రభుత్వం లో రూ. 10వేలు జీతం ఇస్తామని చెప్పినా వారి కలనెరవేరేనా అన్న సందిగ్ధం నెలకొంది.2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గెలిచి అధికారంలోకి వచ్చాక అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టారు.ప్రతి ఏడాది ఆగస్టు 15వ తేదీన ఈవ్యవస్థను మరో సంవత్సరం కొనసాగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించేవారు. ఆ ప్రకారం 2023 ఆగస్టు 15న చేసిన ప్రకటన 2024 ఆగస్టు 14 తేదీతో ముగుస్తుంది. ఆ తర్వాత ఈ వ్యవస్థ కొనసాగింపు లేనట్లే. అయితే వైకాపా ప్రభుత్వంలో ప్రతి పనికి వాలంటీర్ అత్యంత కీలకం.50 కుటుంబాలకు ఒక వాలంటీర్ ను గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది నిరుద్యోగులు వాలంటీర్లుగా విధుల్లో చేరారు. ఇలా చేరిన వారిలో టెన్త్, ఇంటర్, డిగ్రీ చదివిన వారు ఉన్నారు. వాస్తవానికి వాలంటీర్ కు టెన్త్ అర్హత సరిపోతుంది.అయితే ఎంతోమంది నిరుద్యోగులు కనీసం నెలకు ఆ ఐదు వేల రూపాయలైనా వస్తాయి కదా అని వాలంటీర్లుగా చేరారు.వారితో గత ప్రభుత్వం అనేక పనులు చేయించింది.ఏ సంక్షేమ పథకం చేపట్టిన దానికి లబ్ధిదారులను ఎంపిక చేయడంలో ప్రాథమిక బాధ్యత వాలంటీర్లు నిర్వర్తించేవారు. తమ పరిధిలోని 50 కుటుంబాలలో ఏ కుటుంబంలో ఏ సభ్యుడికి ఏ పథకం వర్తిస్తుంది అనేది వారే గుర్తించి ఆ ఇంటికి వెళ్లి వారితో కావలసిన డాక్యుమెంట్లు తీసుకుని దరఖాస్తు పెట్టించేవారు. అర్హులను ఎంపిక చేసి వారి ఖాతాలో నేరుగా పథకం లబ్ధి తాలూకు డబ్బులు పడేవి. ఈ వ్యవస్థలో లబ్దిదారుడు, వాలంటీరు, ప్రభుత్వం సీఎం బటన్ నొక్కడం తప్పితే మధ్యలో ఎవరి ప్రమేయం లేదు. ఈకారణంగానే ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు మధ్య కనీస సంబంధాలు తెగిపోయాయి. ఈ విషయాన్ని గత ఐదేళ్లలో అనేకసార్లు పార్టీ శ్రేణులు మొర పెట్టు కున్నాయి. అయినా అధిష్టానం

-2లో

పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

5న జరిగే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలను విజయవంతం చేయాలి

అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య

-వార్తలు మెయిన్‌లో

4న సీపీఐ ఆధ్వర్యంలో
రెవెన్యూ భూబాధితుల సమావేశం

వారికి అండగా పోరాడుతాం

కబ్జా చేసిన అసైన్డ్ భూములను పేదలకు పంచాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జి.ఈశ్వరయ్య డిమాండ్

ఉద్యోగుల మన్ననలు పొందడం సంతోషంగా ఉంది

పదవి విరమణ సమావేశంలో డాక్టర్ రత్నకుమారి...

విశాలాంధ్ర - కడప : ప్రభుత్వ అధికారిగా కీలకమైన విధులను నిర్వర్తించాను. అందులో భాగంగా ఉద్యోగుల నుంచి మన్ననలు పొందడం ఆత్మ సంతృప్తి ఇచ్చిందని వైద్య ఆరోగ్యశాఖ జోన్ -4 రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రత్నకుమారి

-5లో

ప్రతి విద్యార్థీ లక్ష్యాన్ని..
నిర్దేశించుకోవాలి

పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా- ఉపాధ్యాయుడు నూరుల్లాకు ఘన సన్మానం :మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని మడితాడు పంచాయతీ గుట్టకిందరాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సుమలత ఆధ్వర్యంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు షేక్ నూరుల్లాను పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు రిటైర్మెంట్ అనేది సర్వసాధారణమని విది నిర్వహణలో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు పడకుండా సహచర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు, విద్యార్థులకు తనదైన శైలిలో ప్రతిభ కనబరిచి విద్యను బోధించి, అందరి ప్రశంసలు సాధారణమైన విషయం కాదన్నారు,విద్యార్థినీ విద్యార్థులు ఎప్పుడు ఒకటే గుర్తుపెట్టుకోవాలి, ప్రతి విద్యార్థి చిన్న తనం నుంచి ఒక లక్ష్యాన్ని

-3లో

కమిషనర్‌గా ఐఏఎస్ అధికారినే నియమించాలి: సీపీఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : గత కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ వారం రోజుల క్రిందట రిలీవ్ అయినప్పటికీ కడప నగరపాలక సంస్థకు వెంటనే కొత్త కమిషనర్ ను నియమించడంలో ప్రభుత్వం తాత్సారం చేయడం తగదని సిపిఐ కడప నగర కార్యదర్శి యన్.వెంకట శివ పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీన ప్రభుత్వం ప్రకటించిన ఐఏఎస్ అధికారి తేజ్ భరత్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించని నేపథ్యంలో మరో ఐఏఎస్ అధికారికి బాధ్యతలు అప్పజెప్పేందుకు ప్రభుత్వం వెంటనే చిత్తశుద్ధితో వ్యవహరించాల న్నారు. జూలై 23 నుండి ఇప్పటివరకు రెగ్యులర్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి లేకపోవడంతో నగర పాలక పాలన గాడి తప్పుతోందన్నారు. ఇప్పటికే ఇంజనీరింగ్ విభాగంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ఫైళ్లను మాయం చేసినట్లు పలు ఆరోపణలు ఉన్నాయని, పారిశుద్ధ్యం పడకేస్తున్నదని విమర్శించారు. తేజ్ భరత్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకోని నేప థ్యంలో పూర్వకాలంలో మాదిరి గ్రూప్ సర్వీస్ అధికారిని కమిషనర్ గా నియమించే ఆలోచన చేయకుండా ఐఏఎస్ అధికారినే కమిషనర్ గా సత్వరమే నియమించి కార్పొరేషన్‌ను ప్రక్షాళన చేయాలన్నారు.

ఉమ్మడి వనరుల పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర- తొండూరు: గ్రామీణ ప్రాం తాల్లో ఉన్న ఉమ్మ డి వనరు లను పరిరక్షించి వాటి ని అభివృద్ధి పరు చుకోవడం ప్రతి ఒక్క పౌరు దుని బాధ్యతని జిల్లా క్లస్టర్ కోఆర్డినేటర్ జి లావణ్య పేర్కొన్నారు. బుధవారం తొండూరు మండల కేంద్రం లోని ఎంపిడిఓ కార్యక్రమం లో అధికారుల సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఏపీవో లావణ్య ఈసీ జనార్దన్ రెడ్డిలు మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి వాటిని అభివృద్ధి చేసి గ్రామంలోని పౌరులందరికీ హక్కు కల్పించేలాగున కొండలు గుట్టలు బంజరు భూములు వాగులు, వంకలు, పచ్చిక బయలు స్మశాన వాటికలు మొదలైన వాటిని గ్రామస్తులు అందరికీ సమాన హక్కులు కల్పించేలాగున ఈ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు ఉమ్మడి వనరులు ఏ ఒక్కరి సొంతం కావు ఇవి ఊరందరి ఆస్తులు అని వీటిని కాపాడుకునే బాధ్యత మన అందరిదీ దీనివలన గ్రామీణ ప్రజలకు వంట చెరుకు పశువులకు మేత తేనె అడవి పనులు ఆకు, ఎరువులు, మందు మొక్కలు పొరకలు మొదలైన వనరులన్నీ ఈ ఉమ్మడి వనరు లను కాపాడడం ద్వారా లభిస్తాయి అంతేకాకుండా భూగర్భ జల వనరులు అభివృద్ధి చెందుతాయి వర్షాలు ఎక్కువ పడడంతో పాటు మట్టిలో తేమ శాతం పెరుగుతుంది కాబట్టి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలందరూ కాపాడుకొని భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత మనందరి కర్తవ్యమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చంద్రబాబు ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణంలో పెద ప్రజలు ఇబ్బంది పడకూడదు ప్రతి పేదవాడి సొం తింటి కల నెరవేరేళ చంద్రబాబు చంద్రబాబు పాలనలో కొనసాగుతోందని.టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డి అన్నారు. బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే కీలకమైన 5 ఫైల్ల పై సంతకం చేశారనీ ఒక ప్రకటనలో తెలిపారు వేలాది మంది నిరోద్యోగులు, రైతులు,యువత, పేదలకు లబ్ది చేకూరిందనీ తెలిపారు. హౌసింగ్ ఫర్ ఆల్ అనే నినాదంతో చంద్రబాబు ప్రభు త్వం ముందుకు పోతుం దన్నారు. లక్షల ఎకరాలు దోచుకోవడానికి వైసీపీ నేతలకు భూమి ఉంది కానీ పేదవాడికి రెండు సెంట్లు ఇవ్వడానికి నాడు భూమి లేదా అని ప్రశ్నించారు. నేడు చంద్రబాబు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు పేదలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. సొంత స్థలం ఉంది కూడా ఇళ్ల నిర్మించుకోలేని మధ్యతరగతి వారికి కోసం రాష్ట్ర ప్రభుత్వం 4 లక్షలు ఇంటి నిర్మాణానికి సహాయం అందిం చనున్నారు. గత ప్రభుత్వంలో పూర్తి చేయకుండా నిలపేసిన ఇళ్లను చంద్రబాబు ప్రభుత్వం పూర్తి చేయనుందన్నారు. అలాగే జర్నలిస్టుల కు కూడా ఎన్డీఏ ప్రభుత్వం ఇళ్ళు కట్టించి ఇవ్వనుందనీ తెలిపారు.

నీటి సరఫరాపై ఎమ్మెల్యే 'ఆది' దృష్టి !

నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్- 4 బోర్లలో సమృద్ధిగా నీరు - మెరుగైన ఫలితాలపై ఆశలు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపా లిక తాగునీటి సరఫరా వ్యవస్థపై స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి దృష్టి సారించారు. పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా తాజాగా 5 చోట్ల బోరు బావులు తవ్వించగా నాలుగు బోర్లలో సమృద్ధిగా నీరు లభ్యం కావడం విశేషం. దీంతో పాటు స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని ట్రాఫిక్ దిమ్మె తరచూ ప్రమాదాలకు గురై దెబ్బతింటున్న నేపథ్యంలో రోడ్ల వెడల్పును సవరించి మధ్యలో దీనిని అమర్చడంతో పాటు ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను కూడా అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే ఆది భావిస్తున్న ట్లు తెలిసింది. ఆ మేరకు సంబం ధిత అధికారు లతో ఆయన చర్చి స్తున్న ట్లు సమాచారం. ఎమ్మెల్యే ఆది మొద టి నుండి ఎర్రగుం ట్ల, జమ్మలమడుగు పుర పాలి కల్లో పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు, మురుగు కాలువలు, విద్యుత్ సరఫరా వంటి వసతు లపై ప్రత్యే క దృష్టి సారించారు. అందులో భాగంగా నే నిత్యం అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. అభివృద్ధి అంశంలో స్థానిక పరిశ్రమలను కూడా భాగ స్వాము లను చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించా లని ఎమ్మెల్యే ఆది తలంచినట్లు తెలుస్తోం ది. త్వరలో నే నియోజకవర్గంలోని ఎర్రగుంట్ల, జమ్మల మడుగు పురపాలికల్లో చెప్పుకోదగ్గ అభివృద్ధి కనిపిం చడం ఖాయమని పలువురు అభిప్రాయపడు తున్నారు.

అప్పులు చేయడంలో జగన్, చంద్రబాబు దొందూదొందే: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: అప్పులు చేయ డంలో మాజీ ముఖ్యమంత్రి జగన్, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుకు తేడాలేదని ఇరువురు దొందూ దొందేనని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఆయన మాట్లాడుతూ కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకినట్లుంది చంద్రబాబు ప్రభుత్వ వైఖరి ఉందన్నారు. జగన్ ప్రభుత్వం ఆర్థిక అరాచకత్వానికి పాల్పడి అందినకాడల్లా అప్పుతెచ్చి రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిందని టిడిపి కూటమి పార్టీలు కోడై కూశాయన్నారు. ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వం అదే పని చేస్తోందన్నారు. చంద్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 48 రోజులయింది. ఈ 48 రోజుల్లోనే 12 వేల కోట్ల రూపాయలు అప్పు చేసిందన్నారు. జూన్ 25 న 2వేలు,జులై 7 న 5వేలు,జులై 16 న 2 వేలు,జులై 30 న 3 వేల రూపాయలు రిజర్వ్ బ్యాంకు దగ్గర అప్పు చేసింది.జగన్ ప్రభుత్వానికి, చంద్ర బాబు ప్రభుత్వానికి తేడా కనిపించడం లేదు. దొందూ దొందే అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 4 నెలలు గడిచిపోయి నా,ఈ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 48 రోజులైనా రెగ్యులర్ బడ్జెట్ ప్రవేశ పెట్టక పోవడం శోచనీయం.ఇది ప్రభుత్వ అసమర్థతకు నిద ర్శనమన్నారు. ఒకే ఆర్థిక సంవత్సరం లో 2 సార్లు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టడం శోచనీ యమన్నారు. ఇటీవలనే అసెంబ్లీ సమావేశాలు జరిగినా యి.ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో పెట్టకుండా ఆర్డినెన్సు ఇవ్వడం దురదృష్టకరమని తెలిపారు. ఈ చర్య అసెంబ్లీని కించపరచడం అవుతుందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కాంగ్రెస్ మానస పథకమని, కొన్ని లక్షలమంది కి ప్రాణ భిక్ష పెట్టిందన్నారు. ఈ పథకాన్ని రద్దు చేసే ఆలోచన ప్రభుత్వానికి వుంటే వెంటనే విరమించు కోవాలని సూచించారు. 8 నెలలుగా పెండింగులో వున్న 2500 కోట్ల రూపాయల ఆరోగ్యశ్రీ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

అడకత్తెరలో వాలెంటీరు..!

(మొదటి పేజీ తరువాయి) ఖరారు చేయలేదు. చివరకు తగిన ప్రతిఫలం అనుభవించవలసి వచ్చింది.

సెల్ఫోన్లు, డివైస్లు స్వాధీనం: ఎన్నికలకు ముందు వలంటీర్లను ఎలాంటి విధులకు ఉపయోగిం చరాదని ఎన్నికల కమిషన్ ఖచ్చితమైన నిబంధనలను విధించింది. వలంటీర్ల నుంచి సెల్ ఫోన్లు,డివైసులు తదితర సామాగ్రిని సచివాలయాలు స్వాధీనం చేసు కున్నాయి. చివరకు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ విషయంలోనూ న్యాయపరంగా అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. చివరకు కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక పెన్షన్లు పంపిణీ బాధ్యతల నుంచి కూడా వలంటీర్లను పక్కన పెట్టింది.దీంతో జులై నెల లో సచివాలయం ఉద్యోగులే ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. ఎన్నికల సమయంలో వైసీపీ నాయ కులు వలంటీర్లను రాజీనామా చేయాలని ఒత్తిడి తెచ్చారు. చేయకపోతే వారి స్థానంలో మరొకరిని అనధికారికంగా ఏర్పాటు చేసుకున్నారు.మళ్ళీ తమ ప్రభుత్వమే వస్తుందని, వలంటీర్ వ్యవస్థను కొనసాగి స్తామని,రాజీనామాలు చేయని వారిని ఏదో సాకుతో తొలగించేస్తామని బెదిరించారు. కొంతమంది రాజీనామాలు చేశారు.కొంతమంది చేయలేదు. రాజీనామాలు చేసిన వారికి గత ప్రభుత్వంలోనే జీతాలు ఆపేశారు.చేయని వారికి మాత్రం జీతాలు వేశారు. ఏప్రిల్, మే, జూన్ ఆమూడు నెలల్లో కూడా రాజీనామాలు చేయని వలంటీర్లకు జీతాలు పడ్డాయి. ప్రస్తుతం జూలై నెల వచ్చేసరికి వారికి కూడా జీతాలు పడలేదు.మరో రెండు రోజుల్లో జూలై నెల ముగిసి ఆగస్టు నెల ప్రవేశించబోతోంది. ఈ పరిస్థితుల్లో ఇక జీతాలు పడతాయని నమ్మకం కూడా సన్నగిల్లి పోయింది.ఆగస్టు నెల పెన్షన్లు కూడా సచివాలయ ఉద్యోగులే ఇంటింటికి వెళ్లి ఇస్తారని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది.అంటే దీనిని బట్టి ఆగస్టులో కూడా పెన్షన్లు పంపిణీ నుంచి వలంటీర్లను పక్కన పెట్టేసినట్లే.

వాలెంటీర్ల పరిస్థితి అగమ్యగోచరం: దీన్ని బట్టి రాజీనామా చేయని వలంటీర్లు పరిస్థితి కూడా అగమ్య గోచరంగానే తయారయింది.కరోనా విపత్కర పరిస్థితుల్లో వాలంటీర్లు అందించిన సేవలు అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ప్రశంసలు అందుకున్నాయి.అయినప్పటికీ వీరు ఎన్నికల ప్రచార సమయంలో కూటమి పార్టీల నుంచి అనేక పరాభవాలు పొందారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్లు లక్షల్లో ఉండటంతో ఆ తర్వాత కూటమి కూడా తన స్టాండ్ మార్చుకుని వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పదివేల రూపాయలు జీతం పెంచుతామని ప్రకటించారు. రాజీనామాలు చేయని వాలంటీర్లు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే అసలు వాలంటీర్ వ్యవస్థ ఉంటుందో, లేదో అనే సందిగ్ధం ఏర్పడటంతో తమ భవిష్యత్తు ఏమిటనేది ఆ నిరుద్యోగులకు అర్థం కావడం లేదు.

బోనాలకు స్మశాన స్థలం కేటాయింపు

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం బోనాల గ్రామానికి స్మశాన స్థలాన్ని అధికా రులు కేటాయించారు. గ్రామ శివార్లలో 60సెంట్ల కేటాయిస్తూ హద్దులు వేసి బోర్డును ఏర్పాటువేశారు. గ్రామంలో సుమారు వంద సంవత్సరాల నుంచి స్మశానంలేక గ్రామ స్థులు అంత్యక్రియలు నిర్వహించుకు నేందు కు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నేవారు. పలు మార్లు స్మశానానికి స్థలం కేటాయిం చాలని అధికారులకు, రాజకీయనాయకులకు విన్న వించారు. ఎట్టకేలకు రెవెన్యూ అధికా రులు పాత రికార్డులను పరిశీలించారు. రికార్డు లలో స్మశానానికి సంబంధించి ప్రత్యేక స్థలం ఉన్నట్లు నిర్ధారణకావడంతో ఆ మేరకు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. డిప్యూటీ తహశీల్దార్ త్రిభువనరెడ్డి అధికారులను తీసుకెళ్లి స్మశానానికి సంబంధించిన స్థలాన్ని గుర్తించి వాటికి హద్దులు నిర్ణయించి హెచ్చ రిక బోర్డును కూడా ఏర్పాటు చేయించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి గ్రామస్థులు పడిన ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపగలిగామన్నారు. స్మశానానికి 60సెంట్ల స్థలం ఉందని ఆక్రమించాలని ఎవ్వరూ ప్రయత్నించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

నారా లోకేష్‌ని కలిసిన కొండా సుబ్బయ్య

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్ర ప్రదేశ్ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ని తాడేపల్లిలోని తన నివాసంలోని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనతో మాట్లాడుతూ గతం నుంచి పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి వారికి సంస్థత స్థానం కల్పించాలని ఆయన కోరారు. అదేవిధంగా కొత్తవారిని కూడా పార్టీ కోసం కష్టపడి పని చేసే విధంగా చూడాలని కోరారు. చాలామంది అధికారం వచ్చాక పార్టీకి అంతా వాళ్లే కష్టపడినట్లు జిమ్మిక్కులు చేస్తున్నారని అటువంటివారిని గుర్తించాలని తెలిపారు. ఇవన్నీ పరిగణంలోకి తీసుకొని నిజమైన కార్యకర్తలకు న్యాయం జరిగేలాగా చూడాలని కోరారు.అదేవిధంగా బడుగు బలహీన వర్గాల వారు మన పార్టీకి ఎక్కువ శాతం ఓట్లు వేసినందుకు వారి నమ్మకాన్ని నెరవేర్చే విధంగా వారికి మంచి రాజకీయ భవిష్యత్తు కలిగించే విధంగా నియోజకవర్గాలలో చర్యలు చేపట్టాలని కోరారు. తెలుగుదేశం పార్టీ కొరకు కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుంటానని వారికి న్యాయం చేస్తానని లోకేష్ హామీ ఇచ్చారని తెలిపారు.



ఉచిత విద్య సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గాలివీడు: ఉచిత వైద్య సేవలు అభినందనీయం అని స్థానిక శ్రీ వేంకటేశ్వర హాస్పిటల్ వైద్యులు డా.పుల్లారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని స్థానిక వెంకటేశ్వర హాస్పిటల్ లో మదనపల్లె శ్రీ వేంకటేశ్వర హార్ట్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ ఎన్. బి. కిషోర్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చెయ్యడం ప్రశంశనీయ మన్నారు. ఈ వైద్య శిబిరంలో బీపీ,షుగర్, ఈసీజీ వంటి పరీక్షలను దాదాపు 250 మందికి పైగా రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ విజయ్ కుమార్, ప్రసాద్, వెంకటేష్, రాహిల్, అక్రమ్, శిరీష, లక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.

..నిర్దేశించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) నిర్దేశించుకోవాలి మనం అనుకున్న గమ్యాన్ని చేరేవరకు ఇష్టంగా చదవాలి అప్పుడే మన తల్లిదండ్రులు కటిక పేదవారైనా విద్యతోనే పేదరికాన్ని తరిమేయచ్చన్నారు,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేదరికంలో పుట్టి ఉన్నతమైన విద్యను అభ్యసించి ప్రపంచానికే ఆదర్శమైన వ్యక్తిగా ఎదిగారన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం తమిళనాడులోని రామేశ్వరంలో ఒక సాధారణ పేద కుటుంబంలో పుట్టి పెరిగి అనేక కష్టాలు పడుతూనే ఉన్నతమైన విద్యను అభ్యసించి ఒక గొప్ప భారతదేశ శాస్త్రవేత్తగా భారత రాష్ట్రపతిగా అధిరోహించారన్నారు, అలాగే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మద్రాసు కు ఈశాన్యంగా 64 కిలోమీటర్ల దూరంలో తిరుత్తణి జన్మించారు చిన్నతనం నుంచి అసాధారణ ప్రజ్ఞ స్వశక్తితో ఉన్నత శిఖరాలను అధిరోహించి పలువురికి మార్గదర్శకంగా తన వృత్తి ధర్మానికి మకుటంగా వెలిగారని గురువులకే గురువుగా ఉపాధ్యాయ వృత్తికే ఆదర్శంగా నిలిచారని ఇటువంటి మహనీయులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు, రాష్ట్ర కూటమి తెలుగుదేశం ప్రభుత్వం గత ప్రభుత్వ పథకాలు పేర్లను మార్చి, ఏపీజే అబ్దుల్ కలాం అమృత యోజన పథకం,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకలవల్ల విద్యార్థులు మహనీయుల గురించి తెలుసుకుంటారన్నారు, పాఠశాలల అభివృద్ధితో పాటు ఉపాధ్యాయుల కోసం నిరంతరం శక్తి వంచన లేకుండా పోరాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి,అరిఫుల్లా,ఇస్మాయిల్, అంజనేయులు,సాంఘిక ఆధ్యాపకులు సంపతి వెంకటరమణ,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

తుపాకీతో కాల్పులు జరిపిన వ్యక్తి అరెస్ట్

నాటు తుపాకీ, కొడవలి స్వాధీనం

విశాలాంధ్ర-మదనపల్లి : తుపాకీతో కాల్పులు, కొడవలితో దాడి చేసిన నిందితున్ని బుధవారం మదనపల్లె తాలూకా పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టుకు సంబంధించి స్థానిక తాలూకా పోలీస్ స్టేషన్ లో డిఎస్పీ ప్రసాద్ రెడ్డి అరెస్టు వివరాలను వెల్లడించారు. డిఎస్పీ తెలిపిన వివరాల మేరకు మదనపల్లె మండలం, వలస పల్లె పంచాయతీ అరవవాండ్ల పల్లెకు చెందిన లక్ష్మయ్య కుమారుడు దివాకర్ అన్న పురుషోత్తం లకు కొద్ది కాలంగా ఆస్తి తగాదాలు ఉన్నాయి. ఈ క్రమంలో పాత కక్షలు మనసులో పెట్టుకున్న దివాకర్ 28వ తేది ఆదివారం రాత్రి స్థానిక నవోదయ పాఠశాల వద్ద అన్నా వదినలతో గొడవ పెట్టుకున్నాడు. ఈ సమయంలో వదిన రెడ్డమ్మ తమ్ముడు రెడ్డి ప్రవీణ్ పై నాటు తుపాకీ తో కాల్పులు జరపడంతో అతని కాలులోకి రవ్వలు దూసుకెళ్లి గాయపడ్డాడు. అడ్డుకున్న ఆనంద్ అనే వ్యక్తిపై కొడవలి దాడి చేసి గాయపరిచాడు. గాయ పడిన బాధితులను స్థానిక సర్వజన బోధన ఆసుపత్రికి తరలిం చారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రూరల్ పోలీసులు దర్యాప్తు అనంతరం నిందితుడు దివాకర్ (29)ను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ ఎస్ శేఖర్, ఎస్సై రవికుమార్, సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.

ఆదిత్యలో ఓరియంటేషన్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి సమీపం లోని పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీ రింగ్ కళాశాలలో బీటెక్ నూతన విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల డైరెక్టర్. డాక్టర్. ఎస్. రామ లింగారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో అంకితభావంతో మెలిగి ఇంజనీరింగ్ విద్యను అభ్యసించాలని ,తల్లిదండ్రులను , గురువులను గౌర వించాలని మరియు ఇంజనీరింగ్ విద్య ఆవశ్యకతను వివరిస్తూ, ఈ సందర్భంగా న్యాక్ %"%o మరి యు" అటానమస్ హోదా రావడం గర్వకారణ మన్నారు. నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె.. సతీష్ బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఇంటెన్షివ్, ఆన్లైన్ కోర్స్ లు చేయాలని కోరారు. కళాశాల "డీన్" డాక్టర్. వి.వి.ఎన్. భాస్కర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య యొక్క ప్రాముఖ్యత మరియు వివిధ ఉద్యోగ అవకాశాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా కాలేజీ "న్యూస్ లెటర్"-24 ను ఆవిష్కరించారు. కళాశాల కరస్పాండెంట్ ఆర్. రామ్మోహన్ రెడ్డి , ప్రెసిడెంట్ ఎం. నాగ మల్లారెడ్డి నూతన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాల విద్యాధిపతులు, అధ్యాపకులు మరియు కళాశాల విద్యార్థులు పాల్గొని నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం : డీఈఓ

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్రంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ ప్రవేశాల కు నోటిఫికేషన్ విడుదల అయిందని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాష్‌రెడ్డి తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరా నికి డైరెక్టర్ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఆగస్టు 27 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. 200 రూపాయల అపరాధ రుసుముతో ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 4వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థుల విధివిధానాలకు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించారు. పదవ తరగతి లో చేరుటకు 14 సంవత్సరాలు నిండిన వారికి, ఇంటర్మీడియట్‌లో చేరుటకు పదవ తరగతి పాసై 15 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు చేయుటకు అర్హులు ఆసక్తి ఉన్న అభ్యా సకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా ల్సింది గా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్ బాబు, ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరాజు, సూపరింటెండెంట్ రవికుమార్ లు జిసిడిఓ రాధా, సిఎంఓ కరుణాకర్ పాల్గొన్నారు.

ఎస్టీయు జిల్లా కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల మండల శాఖ నుంచి జిల్లా ఉపాధ్యక్షులుగా ఆర్. గురయ్య, సాంస్కృతిక కమిటీ కో- కన్వీనర్ గా ఈ. ఆనంద్, ఉపాధ్యాయ వాణి ఇన్చార్జిగా యస్.అబ్దుల్ హుసేన్ ఎన్నిక కావడం సంతోషించ దగ్గ విషయమని మండల అధ్యక్ష, ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు కె. పుల్లయ్య, ఎ. జయరామి రెడ్డి బి. బాష ఒక ప్రకటనలోతెలియ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో ఏకగ్రీవంగా ఎంపిక చేసేందుకు, సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ మా మీద నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మా శక్తి మేరకు సంఘ అభివృద్ధికి మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందు ఉంటామని తెలిపారు. యాప్ ల భారం నుంచి ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు.

అన్నమయ్య ప్రాజెక్టు నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన

అధికారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: ఉమ్మడి కడప జిల్లా పరిధిలోని అన్నమయ్య ప్రాజెక్టు నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రధాని మోడీకి రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం లేఖ విన్నవించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమ య్య జిల్లా రాజంపేట నియోజకవర్గం పరిధిలోని చెయ్యేరు నదిపై నిర్మించిన అన్నమయ్య ప్రాజెక్టు 2021 నవంబరు 19వ తేదీన అప్పట్లో కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయింబ దన్నారు. 2. 24 సామర్థ్యం గల ఈ ప్రాజెక్టు కింద 22500 ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. అలాగే 75 వేల మంది జనాభాకు మంచినీరు అందించాల్సి ఉందన్నారు. 5 గేట్లతో నిర్మించిన ఈ రిజర్వాయర్ స్పిల్ వే నీటి డిశ్చార్జి సామర్థ్యము 2.85 లక్షల క్యూసెక్కులు ఉందన్నారు. 2020 నవంబరులో వచ్చిన తుఫాను కారణంగా స్పిల్ వే గేటు దెబ్బతినింద న్నారు. నెలలు గడిచిన మరమ్మతుల కు ఆమోదం పొందలేదన్నారు. వరద నీరు ఎగువ ప్రాంతం నుంచి ఉధృతంగా వచ్చిన ఆనకట్ట నుంచి నీటిని విడుదల చేయని కారణంగా 2021 నవంబర్ 19వ తేదీన వరద తాకిడికి గురై కొట్టుకుపోయిందన్నారు. ఈ ఘటనలో 34 మంది వ్యక్తులు మరణించ గా ఆనకట్ట పరిధిలోని పులపత్తూరు మందపల్లి గ్రామాలు కొట్టుకుపోయాయి అన్నారు. రిజర్వాయర్ కొత్తగా నిర్మాణం చేపట్టేందుకు 1500 కోట్లతో అవసరమైన అంచనా వ్యయం, అలాగే కొట్టుకుపోయిన రెండు గ్రామాలను పునర్ నిర్మించేందుకు 500 కోట్ల, అలాగే చనిపోయిన వారి కుటుంబాలకు పరిహారం కోసం ఒక్కొక్క కుటుంబా నికి రూ 50 లక్షలు ప్రకారం రూ. 17 కోట్లవ్యయంతో అంచనా వేశారన్నారు. రిజర్వాయర్ సక్రమంగా నిర్వహించలేకపోవడం వల్ల కోట్లకు పైగా గత వైసిపి ప్రభుత్వానికి నష్టం వాటిల్లిందని ఆరోపించారు. ఇంత పెద్ద సంఘటన జరిగినప్పటికీ రిజర్వాయర్ కార్యాలయంలో పనిచే యు అధికారులు ఇప్పటికీ అక్కడే విధులు నిర్వహి స్తున్నారు. ఇంత వరకు అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేద న్నారు., ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి నిర్లక్ష్యం వహించిన అధికారు లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాము ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని డాక్టర్ కుంచం హెచ్చరించారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-రాయచోటి: వీరబల్లి మండలం మట్లి, సీతంపేట, కొత్తపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.శివారెడ్డి పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ కోశాధికారి జి కిషోర్ కుమార్‌రెడ్డి కొడుకు షణ్ముఖరెడ్డి ఆయన తమ్ముడి కుమార్తె జశ్విత రెడ్డిల జన్మదినం సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్‌లు కొనుగోలు చేసి లయన్స్ క్లబ్ ద్వారా పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు ఉపయోగపడే పలు కార్యక్రమాలు చేయడానికి తాను అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. కిషోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ పేదవారికి ఉపయోగపడే విధంగా సహాయపడాలని కోరారు. అలాగే లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు మట్లి సర్పంచ్ ఎస్.నాగార్జునచారి, మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్యలు మాట్లాడుతూ కులమతాలకతీతంగా పేదవారికి సహాయపడుతూ నిస్వార్థంగా నిజాయితీగా హర్షించదగ్గ విషయం అన్నారు. సమాజంలో దాతలు ముందుకు వచ్చి లయన్స్ క్లబ్ కు సహాయ పడితే లయన్స్ క్లబ్ పేదవారికి సహాయపడడానికి అహర్నిశలు కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి షేక్ ఇందాద్ అహ్మద్, లయన్స్ క్లబ్ సభ్యులు పవన్‌కుమార్ నాయుడు, ఎంపీటీసీ సభ్యుడు పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటరమణ, వెంకట రామరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

..విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి) అధికారులను ఆదేశించా రు. కార్యక్రమానికి హాజరైన వారికి తాగునీటిని సర ఫరా, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని కడప ఇంచార్జ్ మునిసిపల్ కమీ షనర్ రాకేష్ ను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించి జిల్లాలో సాధించిన ప్రగతిని చాటిచెప్పేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేయాలని డిఆర్డీఏ, డ్వామా, హార్టికల్చర్, ఏపీఎంఐపీ, జల వనరుల శాఖ, వ్యవసాయం, ఎస్సీ కార్పొరేషన్, తదితర శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉదయం పెరేడ్ మైదానంలో, సాంస్కృతిక కార్యాక్రమాల నిర్వహణ కు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండువగా సాగేలా సంసిద్ధం చేయాలని డీఈవోను ఆదేశించారు. పెరేడ్ మైదానంలో రంగు కాగితాలు, పూల అలంకరణతో శోభాయ మానంగా తీర్చిదిద్దాలన్నారు. ఆయా శాఖల్లో విశిష్ట సేవలు అందిం చిన ఉత్తమ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయడానికి సంబంధిత ప్రతిపాదిత జాబితాను నిర్ణీత గడువు లోపు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడప ఇం చార్జి ఆర్డీవో వెంకటపతి సిపివో వెంకటరావు, జడ్పి సీఈఓ సుధా కర్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డీఎంహెచ్ డా. నాగరాజు, వ్యవసాయ శాఖ జేడీ నాగేశ్వరరావు, డిటిసి మీరా ప్రసాద్, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మదనపల్లె: ఏపీయూ డబ్ల్యుజే అన్నమయ్య జిల్లా ప్రథమ మహాసభలను జయప్ర దం చేయాలని యూనియన్ అన్నమ య్య జిల్లా కన్వీనర్ గొనిపల్లి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. రాయచోటి పట్టణంలోని ప్రీతం రెసిడెన్సీలో ఆగస్టు 1వ తేదీ ఉదయం 10 గంటలకు జరిగే ఏపీయూడబ్ల్యుజే జిల్లా ప్రథమ మహాసభలకు జిల్లాలోని అన్ని పత్రిక లు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు చెందిన పాత్రికేయులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రాంప్ర సాదొడ్డి, ఏపీయూడబ్ల్యుజే రాష్ట్ర కార్యదర్శి పి. రామసుబ్బారెడ్డి, వైఎస్ ఆర్ జిల్లా ప్రధాన కార్య దర్శి బీవీ నాగి రెడ్డి, విశిష్ట అతిథులుగా కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ విద్యాసాగరానాయుడు హాజరవు తా రన్నా రు. మహాసభల సందర్భంగా ఉదయం జరిగే సమావేశం అనంతరం మధ్యాహ్నం జిల్లా కమిటీతో పాటు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కమిటీలను కూడా ఏర్పాటు చేస్తామన్నా రు. జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరుకావాలని వారు కోరారు..

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర–పులివెందుల: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లని మలేరి యా జిల్లా అధికారి మనోరమ వెల్ల డించారు. పులివెం దుల పట్టణం ప్రాంతం లోని ఇస్లాంపు రం, వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చాగలేరు, తాళ్లపల్లె ఆరోగ్య కేంద్రం ల్యాబ్ ను బుధవారం ఆమె పరిశీలిం చారు. మనోరమ మాట్లడుతూ మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోధకాలు, ఫైలేరి యా, మెదడు వాపు వంటి వ్యాధులు దోమకాటు కాటు వల్ల వస్తాయ న్నారు. జూలై 1వ తేదీ నుండి 31 వరకు నిర్వహించిన డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవములు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో అన్ని గ్రామాలలో నిర్వ హించి, డెంగ్యూ వ్యాధు లు రాకుండా తీసుకోవలసిన జాగ్ర త్తలు గురించి ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ప్రజల కూ వివరించా మన్నా రు. ప్రజల సహరిస్తే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టవచ్చు అని డ్రైడే కార్యక్రమ ము ప్రతి శుక్రవారం ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమ ములో పులివెందుల వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఖాజా మొద్దీన్ డాక్టర్ శాంతి కుమార్, డాక్టర్:ఆఫ్రిన్. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య సీనియర్ అసిస్టెంట్ నరేష్, సి. హెచ్.ఓ రెడ్డమ్మ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలకు సురక్షిత మంచినీరు చేతిపంపు బోర్లు ఏర్పాట్లు

విశాలాంధ్ర – బ్రహ్మంగారి మఠం : మండల కేంద్రము పరిధిలో ప్రభు నగర్ జింకలనగర్ ఎస్సీ గ్రామాలలో సురక్షిత మంచినీరు కొరకు చేతిపంపు బోర్లు నూతనంగా ఏర్పాట్లను పిచ్చిరెడ్డి ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ కడప వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేతి పంపు బోర్లను చేయడం జరిగిందని సొసైటీ అధ్యక్షుడు సాజిద్ హుస్సేన్ పేర్కొన్నారు. అందులో భాగంగానే బ్రహ్మంగారిమఠం మండలం పరిధిలో ఉన్న ప్రభునగర్ జింక నగర్ గ్రామా ల ప్రజలు సురక్షిత మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసిన అన్నారు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో అన్ని గ్రామాలలో ఎస్సీ ఎస్టీ బీసీలకు ఈ సొసైటీ తరఫున సురక్షిత మంచినీరు చేతిపంపు బోరలను ఏర్పాట్లు చేస్తు న్నామన్నారు. గ్రామ ప్రజలు కూడా వారికి సహకరిస్తు న్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ కాలనీ ప్రజలు గ్రామస్తులు మాట్లాడుతూ పిచ్చి రెడ్డి ఎడ్యుకేషన్ అండ్ సొసైటీ కమిటీ సభ్యులు మా గ్రామాలకు సురక్షిత మైన మంచినీరు కల్పించడం విద్యుత్ మోటారు రిపేరు వచ్చిన కరెంటు లేకపోయినా చేతి పంపు బోరలను ద్వారా మాకు సౌకర్యం నీటిని కల్పించారని వారికి వారికి సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రత్న స్వామి, దేవదాస్, గ్రామస్తులు చిన్న ఓబులేష్ నారాయణ, చలపతి జ్ఞానేశ్వర్ రావు మహిళలు పాల్గొన్నారు.

రహదారులపై ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

విశాలాంధ్ర-రాయచోటి: రహదారులపై ప్రమాదాల నివారణ కు కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ రాష్ట్ర రహదారులపై గుర్తించిన బ్లాక్ స్పాట్లపై చర్యలు తీసుకోవా లని, మైనర్లు వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహ నాలు నడపడంపై పర్యవేక్షణ పెంచా లని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశిం చారు. బుధవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా స్థాయి రహదారులపై భద్రత కమిటీ సమావేశం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధ్యక్షతన నిర్వహించారు. అన్నమయ్య జిల్లా ఆర్టీఓ భరత్ చవాన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరి నుంచి జూన్ వరకు రహదారులపై ప్రమాదాల వివరాలు, హిట్ అండ్ రన్ కేసులు, రహదారులపై భద్రత అవగాహన కార్యక్రమాలు, బ్లాక్ స్పాట్లపై (ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలు) తీసుకున్న చర్యలు, తదితర అంశాలపై జిల్లా సంయుక్త కలెక్టర్ కు వివరించారు. 2023 సంవత్సరంతో పోలిస్తే 2024 సంవత్సరంలో రహదారులపై ప్రమాదాలు, మరణాలు, గాయాల పాలైన వారి సంఖ్య, తగ్గిందని ఆర్టీవో సంయుక్త కలెక్టర్‌కు వివరించారు. అన్నమయ్య జిల్లాలో ఈ సంవత్సరం 10 హిట్ అండ్ రన్ కేసులు నమోదు అయ్యా యని తెలిపారు. జిల్లాలో 65 బ్లాక్ స్పాట్లను గుర్తించామని వాటిమీద తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని కళాశాలలో రహదా రులపై భద్రత గురించి అవగాహ న కార్యక్రమాలు నిర్వహించాలని ఆర్టిఓను ఆదేశించారు. పోలీసు శాఖ వారిని ఉద్దేశించి మాట్లాడు తూ రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా బైకులు నడిపే వారికి జరుగుతున్నాయని, వారిపై పర్యవేక్షణ పెంచి హెల్మెట్ లేని వారిపై చలానాలను విధించాలని మద్యం తాగి నడిపే వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని 18 సంవత్సరాలు నిండని మైనర్లు రహదా రులపై వాహనాలను నడప కుండా చర్యలు తీసుకోవా లని ఆదేశిం చారు. రాయ చోటి ఆర్డీవో, రాజంపేట, మదనపల్లి సబ్ కలెక్టర్లను ఉద్దేశించి మాట్లాడు తూ జాతీయ రాష్ట్ర రహదారులపై భూ ఆక్రమణలను పర్యవేక్షించాల ని ఆదేశించారు. ప్రతి 50 కిలోమీటర్లకు ఒక ట్రౌమ కేర్ సెంటర్లను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఐఆర్‌ఏడి మొబైల్ అప్లికేషన్ ను ఎక్కువగా ఉపయోగించు కోవాలని అధికారులను ఆదేశి ంచారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణరావు, రాజంపేట మదనపల్లి సబ్ కలెక్టర్లు మేఘ స్వరూప్, నైదియాదేవి, రాయచోటి ఆర్డీవో రంగస్వామి, మునిసిపల్ కమిషనర్లు, డిఎం అండ్‌హెచ్ఓ కొండయ్య, పోలీస్ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

ఆర్కిటెక్చర్ వైవియు వీసీల భేటీ

విశాలాంధ్ర–కడప వైవీయు : యోగి వేమన విశ్వవిద్యాల యం ఉపకులపతి ఆచార్య కే కృష్ణారెడ్డి, డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య జ.విశ్వనాథ కుమార్ భేటీ అయ్యారు. బుధవారం విసి ఆచార్య విశ్వనాధ కుమార్ తొలిసారిగా యోగి వేమన విశ్వవిద్యాల యాన్ని సందర్శించారు. ఇరువురు వీసీలు కలిసి విశ్వవిద్యా లయాల అభివృద్ధి గురించి పలు విషయాలు చర్చించారు. విశ్వవిద్యాలయ ప్రగతి గురించి అడిగి తెలుసు కున్నారు. వీరితోపాటు వైవియు కుల సచివులు ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి, ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ కుల సచివులు రాజేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

పోరుమామిళ్ల పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన కడప జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ను ఎస్పీ హర్ష వర్దన్ రాజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను మరియు రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నూతనంగా అమల్లోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత పై అవగాహన పెంపొందించుకోవాలని పోలీస్ అధికారుల కు ఆయన సూచించారు. ఫిర్యాదు దారుల తో గౌరవంగా మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. అత్యధిక ప్రాధాన్యతతో త్వరితగతిన పరిష్క రించాలని సంబంధిత అధికారులకు ఆదే శించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలన్నారు. బహిరంగ మద్యపానం జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చోరీలు జరగకుండా పోలీస్ గస్తీ ముమ్మరం చేయాలన్నారు. విజిబుల్ పోలీ స్సింగ్ లో భాగంగా ప్రతిరోజు కాలనీలను సందర్శించి ప్రజలతో ముఖాముఖి మాట్లా డి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరిం చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు జర్నలిస్టుల సమస్యల పై ఎస్పీకి వివరించారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ చిరంజీవి, ఎస్సై తిమోతి, సిబ్బంది పాల్గొన్నారు.

పొలంబడితో నాణ్యమైన అధిక దిగుబడి

విశాలాంధ్ర–లక్కిరెడ్డిపల్లె : అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడిని సాధించడం ఎలాగో చేసి చూపించేందుకే పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్ర నాయక్ పేర్కొన్నారు. బుధవారం గంగనపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నటు వంటి పొలంబడి కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. పర్యవేక్షణలో భాగంగా రైతులతో ఆత్మీయంగా ముచ్చటించిన ఆయన పొలంబడి ఆవశ్యకతను రైతాంగా నికి తెలియజేయడంతో పాటు పొలంబడి నిర్వహణకు అవసరమయ్యే వివిధ రకాల ఇన్పుట్లు పొలంబడి రైతులకు అందించ డం, సాంకేతిక మెలకువలు నేర్పడం తద్వారా అతి తక్కువ ఖర్చుతో మేలైన అధిక దిగుబడులు సాధించడం జరుగు తుందన్నారు. వ్యవసాయ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించా లని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమం లో లక్కిరెడ్డిపల్లి సహాయ వ్యవసాయ సంచా లకులు జయరాణి, లక్కిరెడ్డిపల్లి మండల వ్యవసాయ అధికారి రమేష్ బాబు రావు, వ్యవసాయ విస్తరణ అధికారులు, సిబ్బంది, గ్రామ రైతాంగం పాల్గొన్నారు.

గాలేరు నగిరి కాలువకు మహర్దశ

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన తరువాత సాగునీటి ప్రాజెక్టులకు మహర్దశ వచ్చింది.30 జూలై 2024 న మంగళవారం తిరుపతి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సాగునీటి ప్రాజెక్టులు తెలుగు గంగా, గాలేరు నగిరి, బాలాజీ రిజర్వాయర్,మల్లెమడుగు తదితర పెండింగ్ ప్రాజెక్టులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో గాలేరు నగిరి ప్రాజెక్టు ఎస్ఇ మదనగోపాల్ పాల్గొన్నారు. రైల్వే కోడూరు మండలం కె బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కన్నెగుంట దిగువ బాగాన నుండి బుడుగుంటపల్లి హరిజనవాడ మాధవరాజు మామిడి తోట మధ్యన గాలేరి నగిరి కాలువ కొరకు గతంలో సంబంధిత అధికారులు సర్వే చేసి రాళ్లు నాటడం జరిగింది.గాలేరు నగిరి సాగునీటి ప్రాజెక్టు కాలువ నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సమాచారం.గాలేరు నగిరి ప్రాజెక్టు వలన మన ప్రాంతంలో సుమారు 60 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. వ్యవసాయ రైతులు కూడా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.శాశ్వత కరువు నివారణ కొరకు సాగునీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిపిఎం పార్టీలు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం అనేక ఉద్యమాలు చేశారు.ఆ ఉద్యమాల ఫలితంగానే గాలేరు నగిరి ప్రాజెక్టు ప్రారంభం కానున్నది.గాలేరు నగిరి కాలువ వలన నష్టపోయిన భూ యజమానులకు గతంలో పరిహారం కూడా చెల్లించినట్లు సమాచారం.పరిహారం అందని వారికి త్వరలోనే పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం జాబితా సిద్ధం చేసినట్లు తెలిసింది.కర్నూలు అనంతపురం జిల్లాల సరిహద్దుల్లో ఉన్న గాలేరు నుంచి చిత్తూరు జిల్లా నగిరి వరకు మొదటి విడతగా గతంలో 350 కోట్ల రూపా యలతో నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదిం చింది.1988లో కాంగ్రెస్ పార్టీ రాయలసీమ సాగునీటి ప్రాజె క్టుల సాధన కోసం పాదయాత్రలు చేపట్టింది.ఈ సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి.రామారావు అనంతపురం చిత్తూరు జిల్లాల కోసం హంద్రీనీవా కడప చిత్తూరు జిల్లాల కోసం గాలేరు నగిరి నిర్మాణం కోసం కడప జిల్లా బాకరాపేట సమీపంలోని ఉద్దిమడుగు వద్ద తిరుపతి సమీపంలోని కరకంబాడి దగ్గర ఎన్టీ రామారావు1988లో శంకుస్థాపన చేశారు.తరువాత 29 ఫిబ్రవరి 1996న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేశారు. అప్పటి బడ్జెట్లో 25 కోట్ల రూపాయలు కేటాయించారు. గతంలో గండికోట జలాశయం నుంచి నగిరి వరకు 338.721 కిలోమీటర్లు పొడవు గల ప్రధాన కాలువ తవ్వకం కోసం దశలవారీగా జరిగేలా ప్యాకేజీల వారీగా పనులు జరగడానికి నిర్మాణ సంస్థలకు అప్పజెప్పడం జరిగింది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాన స్వీకారం చేసే సమయంలోనే సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పడం జరిగింది. గాలేరి నగిరి ప్రాజెక్టు పూర్తయితే సాగునీటికి కొరత ఉండదని రైతులు పేర్కొంటున్నారు.కరువు కోరల నుంచి రైతులకు విముక్తి లభిస్తుంది.ఈ కాలువ వలన రైతులకు అన్ని విధాల ప్రయోజనాలు చేకూరతాయని రైతులు పేర్కొంటున్నారు. ప్రపంచంలోనే పండ్ల తోటలకు రైల్వేకోడూరు ప్రసిద్దికెక్కిం ది. గాలేరు నగిరి కాలువ రావడం రైల్వే కోడూరు నియోజకవర్గం వాసులకు సువర్ణ అవకాశం ఇచ్చింది.

ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి రాముడు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి (రాముడు) ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ముందుగా బుధవారం విజయవాడ నుంచి రాయచోటికి చేరుకున్న మంత్రికి అధికా రులు ప్రజాప్రతి నిధులు పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయం నందు మంత్రి ప్రజలకు అందుబాటులో ఉన్నారు. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా విచ్చేసిన ప్రజలు మంత్రికి పలు సమస్యల పట్ల వినతి పత్రాలను అందజేశారు. ఈ మేరకు మంత్రి స్పందించి సమస్యలన్నింటినీ పరిష్కరించే దిశగా తమ ప్రభుత్వం నడుచుకుంటుందని ఫిర్యాదుదారులకు తెలియజేశారు. అనంతరం మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్లుగా వైసిపి పాలనలో వ్యవస్థలన్నీ అతలాకుతలం అయ్యాయని, వాటన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం చక్కదిద్దుతోందని అన్నారు. వైసిపి లో చేసిన అనాలోచిత పాలనతో ప్రజలకు ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. అన్ని విధాలుగా ప్రజలను గట్టెక్కించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మ్యాని ఫెస్టోలో పేర్కొన్న అంశాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి లాబ్ధిధరునికి ప్రభుత్వ ఫలాలు అందుతాయని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో వుంచుకొని మరిన్ని పథకాలను మన ప్రభుత్వం ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రజా పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని మంత్రి వివరించారు.

2021 నుండి టోకెన్ నెంబర్లను పునః సమీక్షించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయుల యొక్క ప్రావిడెంట్ ఫండ్ సబ్స్క్రిప్షన్ మరియు డి ఏ అరియర్స్, పి.ఎఫ్ అడ్జస్ట్మెంట్ కు సంబంధించి డి డి ఓ ల ద్వారా బిల్లు చేయబడిన టోకెన్ నెంబర్లకు అలాగే డి డి ఓ ల ద్వారా బిల్లు పూర్తి చేసి పేమెంట్ జరిగిన తర్వాత వెలువడిన షెడ్యూల్స్ కు జడ్పీ పిఎఫ్ కడప హెడ్ అఫ్ అకౌంట్ కు వచ్చిన సంబంధిత సంవత్సరం మరియు సంబంధిత నెల టోకెన్ నెంబర్ల షెడ్యూల్స్ లోని ఉద్యోగుల పీఎఫ్ మినహాయింపుల వివరాలు సరిపోవడం లేదని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.బాలగంగి రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాష, సంగమేశ్వర్ రెడ్డి కడప జిల్లా ఖజానా కార్యాలయంలో డిడి గారిని కలిసి పలు సమస్యలు పై వివరించి అనంతరం వినతిపత్రం సమర్పించారు, అలాగే కడప మరియు పులివెం దుల మండలాల ఎంఈఓ ల పరిధిలోని ఏ ఒక్క ఉపాధ్యాయుని కూడా 2018 జులై మరియు 2019 జనవరి డీఏ అరియర్స్ బిల్లు చేయకపోవడం చాలా బాధాకరమని దానిని ప్రస్తుతం బిల్లు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తూ తగు చర్యలు కొరకు రాష్ట్ర ఖజానా అధికారులతో మాట్లాడి డీఏ అరియర్స్ బిల్ చేసుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో వేంపల్లి ఎస్టియు సభ్యురాలు శ్రీమతి జయప్రద తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చిన అతికారికృష్ణ



విశాలాంధ్ర-సిద్ధవటం : మండలం సిద్ధవటం ఎగువపేటలో మంగళవారం దురదృష్టవశాత్తు మృతి చెందిన పవణ్ (33) అనే వ్యక్తికి మంగళవారం రాత్రి రాజంపేట జనసేన నాయ కులు అతికారి క్రిష్ణ పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపి ఆర్థిక సహాయం అందించారు. ఆయన మాట్లాడుతూ పవణ్ చిన్న వయసులోనే మరణించడం చాలా బాధాకరమని వీరి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన అన్నారు.

జిల్లా అభివృద్ధికి సహకరించండి: కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా సమగ్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించి తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మీడియా ప్రతినిధులకు పిలుపునిచ్చారు. జిల్లా చరిత్రను, సాంప్రదాయాలను గౌరవించే విధంగా మంచి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిం చడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మీడియాతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్న విషయం మీ అందరికీ తెలిసిందే. జిల్లాకు సంబంధించి ప్రభుత్వ పథకాల అమలులో ఎక్కడైనా లోపాలు మీ దృష్టికి వస్తే మా దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అన్నారు. నాలుగు వారాలుగా జిల్లా నలుమూలల నుంచి వచ్చే సమస్యలు వందకు ఎనభై శాతం భూ సమస్యలే ఉన్నాయని వీటిలో ప్రజలతో పాటు అధికారుల లోపాలు ఉన్నాయని వాటిని సవరించాలంటే బద్వేల్, జమ్మలమడుగు లాంటి సబ్ డివిజన్లలో జేసీ లాంటి అధికారులను నియమించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా గంజాయిపై జరిగిన చర్చలో జిల్లాలో అధిక శాతం గంజాయికి అలవాటు పడ్డ వారు ఉన్నారని దానిపై మీడియా సూచనలతో పోలీసుశాఖను కలుపుకొని చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని సంస్కృతి సంప్రదాయాలను, కడప జిల్లా చరిత్రను ఇనుమడింప చేసేలా ముందుకెళతామని అభివృద్ధి చేయాల్సిన పుణ్యక్షేత్రాలు, దేవాలయాలను తప్పక గుర్తించి అందుకు కావాల్సిన చర్యలను వేగవంతంగా ముందుకు తీసుకెళతామన్నారు. జర్నలిస్టులు తమకు సంబందిం చిన సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా వాటన్నింటిని సామరస్యంతో సమస్యలు లేకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యోగుల మన్ననలు పొందడం సంతోషంగా ఉంది

(మొదటి పేజీ తరువాయి) అన్నారు. పదవి విరమణ సందర్భంగా ఆ శాఖ ఉద్యోగులు బుధవారం స్థానిక జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో సన్మాన కార్యక్రమంను నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ రత్నకుమారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు మాట్లాడుతూ ఆర్డీ రత్న కుమారి సేవలు ఉద్యోగులకు ఆదర్శవంతంగా నిలుస్తాయన్నారు .సన్మాన గ్రహీత డాక్టర్ రత్నకుమారి మాట్లాడుతూ జిల్లా ప్రజలు, ఉద్యోగులు మంచి మనసున్న వారిని అన్నారు. అందరి సహకారంతోనే మంచి అధికారిగా పేరు తెచ్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని విధి నిర్వహణలో ఉద్యోగులకు న్యాయం చేసినప్పుడే రిటైర్మెంట్కు సార్ధకత చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆమె భర్త డాక్టర్ ప్రభాకర్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు, డిప్యూటీ డైరెక్టర్ భక్త వత్సలం, ఆర్డీ కార్యాలయం ఆఫీస్ సూపరింటెండెంట్లు వెంకట సుబ్బమ్మ,గోపాల్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్లు వై.అథావుల్ల, వి.సి.బత్తినయ్య, వనిషా, రవికుమార్, ఏఎస్ఓ కరుణాకర్, జూనియర్ అసిస్టెంట్ చంద్ర శేఖర్, ఆర్డీ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమర్ధులైన ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు ఉంటుంది :ఎంఈఓ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఉపాధ్యాయులతో, విద్యా కమిటీలతో విద్యార్థిని విద్యార్థులతో మంచి సంబంధాలు కలిగి ఉండే ఉపాధ్యాయులకు విద్యాశాఖ పరంగాను సమాజపరంగానూ మంచి ప్రత్యేక గుర్తింపు ఉంటుం దని మండల విద్యాశాఖ అధికారి పోతురాజు రామయ్య ఉపాధ్యాయురాలు బీదం శేషమ్మ ను కొనియాడారు. బుధవారం విపిఆర్ కండ్రిక గ్రామపంచాయతీ పరిధిలోని తాడివాండ్లపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు సోమశేఖర్ అధ్యక్షతన జరిగిన పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ వివాద రహితురాలుగా, సమర్ధులైన ఉపాధ్యాయురాలి గా శేషమ్మ పనిచేశారని ప్రశంసించారు.పలువురు ఉపాధ్యాయురాలు ఉపాధ్యా యులు శేషమ్మ పని తీరుపై ప్రశంసలు కురిపించారు. శేషమ్మ మాట్లాడుతూ మా ఆహ్వానాన్ని మన్నించి పదవి విరమణ సన్మానోత్సవ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపా రు. ఉపాధ్యాయులు అభిమా నులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున వచ్చి శేషమ్మకు శాలువా కప్పి,విలువైన బహు మతులు అందజేసి నిలువెత్తు పూలమాలతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో రైల్వే విశ్రాంత ఉద్యోగి శేషమ్మ భర్త దక్షిణామూర్తి, తనయులు బీదం రూపేష్ కుమార్, హరికృష్ణ, ఆర్ ప్రవీణ, బీదం మల్లికార్జున రావు,కె రూపేష్, ఉపాధ్యాయులు బీదం సుబ్బరాయు డు, పోకూరు బాలసుబ్రమణ్యం, సోమ శేఖర్, ఎం నరసింహులు, విక్రమవర్మ, కుంబా కన్న య్య, విశ్రాం తి ఉపాధ్యాయులు లక్ష్మీ కుమార్, న్యూస్ రిపోర్టర్ వంకర సుబ్రమణ్యం,యేడుక రామ చంద్ర య్య, రుద్రరాజు విజయ్ కుమార్ రాజు తదితరు లు పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. హాజరైన వారికి విందు ఏర్పాటు చేశారు.

ఏపీయూడబ్ల్యూజే జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

రాష్ట్ర కార్యదర్శి పల్లేటి రామసుబ్బారెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమయ్య జిల్లా రాయచోటిలో ప్రీతం రెసిడెన్సీలో గురువారం జరిగే ఏపీయూడబ్ల్యూజే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి పల్లెటి రామసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా మహాసభల కరపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం జిల్లా మహాసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరవుతున్నారు అన్నారు. వీరితోపాటు జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, జిల్లా విద్యాసాగర్ నాయుడు ఎస్పీ హాజరు కావడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల పెద్ద సంఖ్యలో పాల్గొని ఏపీయూడబ్ల్యూజే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలన్నా రు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు బచ్చోటి భాస్కర్, ఇండ్లూరి వెంకటరెడ్డి, తుపాకుల సురేష్, మంద శివయ్య, త్రివిక్రమ్, కళ్యాణ్, సుబ్బ నరసింహులు, దుర్గయ్య, శ్రీహరి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పదవి విరమణ ఉద్యోగికి ఘన సన్మానం

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రానికి సమీపంలోని వెంగం రాజుగారిపల్లె ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పూజారి రామచంద్రయ్య పదవి విరమణ సందర్భంగా బుధవారం తిరుమలరెడ్డి మంత్రి శివారెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి,లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్ జేయుపి నాయకులు సిద్దు నాయక్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పదవీ విరమణ సర్వసాధారణమని విధి నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఆరోగ్యంగా పదవి విరమణ పొందడం అంటే ఆషామాషీ కాదన్నారు,మీ విశేష జీవితం పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉండాలన్నారు. సహచర ఉపాధ్యాయులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - వీరబల్లి : మండలం లోని అన్ని గ్రామపంచాయతీ ల పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ లకు తెలియజేయడం ఏమనగా 01.08.2024 వతేది న గురువారం ఉదయం 5.00గంటలకు పెన్షన్ పంపిణీ చేసే అధికారి 5.30 గంటలకు క్లస్టర్ వెల్లి పెన్షన్ పంపిణీ మొదలు పెట్టవలెను. పంచాయతీ కార్యదర్శులు మరియు వెల్ఫేర్ అసిస్టెంట్ లు పెన్షన్ డబ్బులు సాయంత్రం లోపు పీడీఓలకు పంపిణీ పూర్తి చేయాలి.అలాగే పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో వాలంటీర్లు లను వినియోగించకూడదన్నారు.

ప్రభుత్వ బోరు ప్రైవేట్ వ్యక్తుల స్వాధీనం

తాగునీటికి నోచుకుని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు

విశాలాంధ్ర- పీలేరు :కొత్తపల్లి కాలనీ(వెంకటాద్రి ఇండ్ల)నందు త్రాగునీటి నీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, జిల్లా నాయకులు ముల్లంగి కృష్ణయ్య లు కాలనీలో ప్రభుత్వం వేసిన త్రాగునీటి బోర్లను సందర్శించారు. ఈ సందర్భంగా పాలకుంట శ్రీనివాసులుమాట్లాడుతూ పీలేరు మండలం ,ముదుపులవేముల పంచాయతీ కొత్తపల్లి కాలనీ(వెంకటాద్రి ఇండ్లు) నందు జల జీవన్ మిషన్ పథకం కింద ప్రభుత్వ నిధులతో 2021 -2022వ సంవత్సర కాలంలో 2 లక్షల 89 వేల రూపాయల వ్యయంతో త్రాగునీటి బోరు వేశారు ఆ బోరులో కాలనీవాసులకు సరిపడా నీరు రాకపోవడంతో ఇదే కాలనీలో మరొకచోట బోరు వెయ్యడంతో పుష్కలంగా భారీ మోతాదుతో నీరు రావడంతో కాలనీవాసులు సంతోషపడ్డారు. ఆ బోరును అగ్రవర్ణానికి చెందిన గంగిరెడ్డి అనే వ్యక్తి తన ఇంటికే పరిమితం చేసుకోవడంతో ఆ సంతోషం కాలనీవాసులకు అడియాసగా మారిందిని ఆవేదన వ్యక్తం చేశారు గంగిరెడ్డి అనే వ్యక్తి దయ తలచి నీరు ఇస్తే కానీ కాలనీవాసులకు దాహం తీరే పరిస్థితి నెలకొందని ఈ సమస్యపై కాలనీవాసులు పలుమార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం చాలా బాధాకర విషయం అని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు కాలనీవాసులకు నీటి సమస్యను పరిష్కరించి వారి దాహం తీర్చాలని లేనిపక్షంలో కాలనీ వాసులతో కలిసి ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తామని పాలకుంట శ్రీనివాసులు హెచ్చరించారు.

బీసీ హాస్టల్ బిల్డింగును కూల్చివేస్తే పట్టించుకోని ఉన్నతాధికారులు

మాల స్టూడెంట్ ఫెడరేషన్ రాయలసీమ అధ్యక్షుడు మలతోటి నరేష్

విశాలాంధ్ర- పీలేరు : బీసీ హాస్టల్ బిల్డింగును కూల్చివేస్తే పట్టి పట్టనట్లుగా అధికారులు వ్యవహారిస్తున్నారని మాల స్టూడెంట్ ఫెడరేషన్ రాయలసీమ అధ్యక్షుడు మలతోటి నరేష్ అన్నారు. పీలేరు పట్టణంలో మాల స్టూడెంట్ ఫెడరేషన్ రాయలసీమ అధ్యక్షుడు మలతోటి నరేష్ ఆధ్వర్యంలో విలేఖరులతో మాట్లాడుతూ మొలకలు చెరువు నందు బీసీ బాలుర హాస్టల్ కు ఓనర్ రమణమ్మ అద్దెకు ఇచ్చారన్నారు. రెండు భవనాలు ఉండగా ఒకటి ప్రైవేట్ స్కూలుకు, మరొక్క బిల్డింగును హాస్టల్ కు బాడుగకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ భవనాలకు బాడుగ కూడా ప్రతినెలా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. మూడు రోజుల కిందట స్కూలుకు చెందిన ప్రహరీ గోడ, బాత్రూములును రెడ్డి శేఖర్ రెడ్డి, గోవిందు, భాస్కర్ రెడ్డి, రాజశేఖర్ కలిసి జెసిబి తో కూల్చివేశారని చెప్పారు. ఈ విషయమై రమణమ్మ ములకలచెరువు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారన్నారు. పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఈనెల 25న హాస్టల్ భవనాన్ని కూల్చివేశారని తెలిపారు. మాల మహానాడు, బీసీ నాయకులు వెళ్లి పోలీసుల నిర్లక్ష్యానికి నిరసనగా స్టేషన్ ముందు ధర్నా కూడా చేశామని తెలియజేశారు. సీఐ వారి పైన కేసులు కడతామని హామీ ఇచ్చారన్నారు. కూల్చివేసిన భవనానికి పంచాయతీకి పన్నులు, కరెంటు బిల్లులు రమణమ్మ కట్టడం జరుగుతుందని చెప్పారు. గతంలో నారాయణ ఐఐటి కి, గురుకుల పాఠశాలకు, విద్యానికేతనకు బాడుగులకు ఇచ్చారని పేర్కొన్నారు. బిల్డింగ్ కూల్చివేసిన వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలు రమణమ్మకు న్యాయం చేయాలని విన్నవించారు. ఈ నిరసన కార్యక్రమంలో మాల స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

చైర్మెన్ ఆధ్వర్యంలో మున్సిపల్ సమావేశం :సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ సాధారణ సమావేశము మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలోఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్లు హాజరయ్యారు. ఈ సమావేశం ప్రారంభం కాగానే ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సమావేశానికి ప్రజలకు ఆహ్వానించండని సమస్యల గురించే కదా చర్చించేదన్నారు. వైస్ చైర్మెన్ సీఎస్ ఖాజా, కౌన్సిలర్ జీలానిలు మాట్లాడుతూ కౌన్సిలర్లు సమావేశానికి వస్తుంటే పోలీసులు ఎవరు మీరు అని ప్రశ్నిస్తున్నారని, ప్రజలు కూడ సమావేశానికి హాజరు అయితే పోలీసులు అడిగి పంపడం ఎందుకని సభలో ప్రశ్నించారు. అలాగే ప్రజలతో పాటు అన్ని పార్టీల వారు సమావేశానికి హాజరుఅయితే ఇబ్బందులు ఏర్పడతాయని వైస్ చైర్మెన్ సభా దృష్టికి తెచ్చారు. కౌన్సిలర్ మునీర్ మాట్లాడుతూ స్మార్టు సిటి పేరుతో మైదుకూరు రోడ్డులో వెడల్పు చేసి విద్యుత్ దీపాలు ఏర్పాటుచేశారని దాదాపు 20 విద్యుత్ దీపాలు వెలగడం లేదని, అలాగే డివైడింగ్ పనులు నాసిరకంగా చేశారని సభలో పేర్కొన్నారు. అధికారులు వెళ్లి పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలన్నారు. కౌన్సిలర్ చింతకుంట సరిత మాట్లాడుతూ తన వార్డులో కాలువ పోరంబోకు స్థలం ఆక్రమించి ఇళ్ల నిర్మాణం చేపట్టారని ఇళ్ల నిర్మాణానికి ఎలా పర్మిషన్ ఇచ్చారని ప్రశ్నించారు. కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మిదేవి మాట్లాడుతూ సాయినాథ్ కాంపౌండ్లో 9 రూంలు కడుతున్నారని సమ్సైడ్ ముందుకు తెచ్చి

కట్టారని తాను ఫిర్యాదు చేస్తే కొద్దిరోజులు పనులు ఆపిన అధికారులు తిరిగి వారు కట్టడాలు చేపడ్తుంటే ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అనంతరం అజెండాలోని 3 అంశం మినహా సభ్యులు ఏకగ్రీవంగా అంశాలన్నింటిని ఆమోదించారు.

చీటీ పాయి భూములలో పేదలను యధావిధిగా కొనసాగించాలి

చీటిపాయలో కబ్జాదారుల భూములను స్వాధీనం చేసుకోవాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని సోమిరెడ్డి పల్లె రెవెన్యూ పొలం చీటీ పాయిలో పేదలు సాగులో ఉన్న ప్రభుత్వ భూములపై టిడిపి నాయకులు దౌర్జన్యం మానుకోవాలని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. అన్వేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఆధ్వర్యంలో చీటీపాయి లో ప్రభుత్వ భూము లను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ మాట్లాడుతూ స్థానిక పేదలు గత పది సంవత్సరాల నుంచి చీటీ పాయి లో ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వకపోవడం వలన ఆ భూములను సాగు చేయకుండా అడ్డుకుంటున్నారని వారు అన్నారు. అదేవిధంగా మామిడి చీనా, జామ, టేకు నాటిన మొక్కలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఆ భూమిని పేదలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. అసైన్డ్ భూములు స్థానిక నిరుపేదల కుటుంబాలకు మాత్రమే అర్హులు కానీ చీటిపాయి లో వందల ఎకరాల ప్రభుత్వ భూములు అనర్హులు ఆక్రమించుకున్న వారిపైన రెవెన్యూ యంత్రాంగం ఎటువంటి కేసులు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పేదలు ఒక ఎకరా సాగు చేయడానికి పోతే ట్రాక్టర్లు ఆపడం పోలీసుల చేత కేసులు నమోదు చేయించడం చేస్తున్నారని వారు అన్నారు. నూతనంగా ఏర్పడిన టిడిపి ప్రభుత్వం మీద గంపెడ ఆశలు పెట్టుకున్న పేదల భూములను ఆక్రమించుకున్న భూములను స్వాధీనం చేసుకుంటారని పేదలు సాగులో ఉన్న వారికి పట్టాలు మంజూరు చేస్తారని ఎదురు చూస్తున్నారన్నారు. స్థానిక శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ప్రభుత్వ భూములను కాపాడాలని అన్యకాంతమైన భూములను స్వాధీనం చేసుకోవాలని చట్ట ప్రకారం స్థానిక పేదలకు భూ పంపిణీ చేసి వలసలు నివారించే పద్ధతిలో చూడాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ జాన్సన్ కు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెదలతో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గండి సునీల్ కుమార్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బ నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుబ్బమ్మ, గోవింద్, చిన్నక్క, దాసరి ప్రశాంతి, భాగ్యమ్మ, సరోజ, వెంకటమ్మలు, పీర్ మందిర్, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ డిప్యూటీ మేయర్ కుమారుని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడపలో టిడిపి యువ నాయకుడు, మాజీ డిప్యూటీ మేయర్ అరిపుల్లా కుమారుడు బుచ్చర్ అబ్దుల్లా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగరంలోని బుచ్చర్ స్ట్రీట్ లో ఉన్న ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో మాజీ డిప్యూటీ మేయర్,టిడిపి నేత అరిఫుల్లా పాల్గొని విద్యార్థులకు నోటు పుస్తకాలు , పెన్నులను పంపిణి చేశారు. అనం తరం పట్టణ వసతి నిరాశ్రయుల గృహంలో వృద్ధులకు ఫ్రూట్స్, బ్రేడ్ లను పంపిణి చేశారు. ఈ సంద ర్భంగా అరిఫుల్లా మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నతమైన చదువు కోసం ప్రతిఒక్కరు సహాయ సహకారాలు అందించాలన్నారు.. పుట్టిన రోజు వేడుకలు జరుపుకునే వారందరు నిరుపేదలకు ఆదుకోవాల న్నారు. అబ్దుల్లా పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఏటా టిడిపి యువ నాయ కుడు అబ్దుల్లా మరిన్ని పుట్టినరోజు వేడుక లను జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టార్ దావుద్, 29వ డివిజన్ టిడిపి మాజీ ఇంచార్జ్ షామీర్, యన్టీఆర్ అల్లాబకష్, కామల్ బాషా, హాస్ను, నిజాం, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే కిషోర్ పీలేరు పర్యటన



విశాలాంధ్ర- పీలేరు: నేడు పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు పర్యటన చేయనున్నారని పీలేరు టీడీపీ మండలం పార్టీ అధ్య క్షులు వి. శ్రీకాంత్ రెడ్డి తెలి పారు. నేడు గురువారం ఉదయం 9:45 నిమిషాలకు పీలేరు టౌన్ అజంతా టాకీస్ రోడ్డు లక్ష్మిపురం,10:15 నిమిషాలకు మోడల్ కాలనీలో వృద్ధులు, వికలాంగులకు సామాజిక పెన్షన్ పంపిణి కార్యక్రమం లో పాల్గొంటారు. తరువాత 11 గంటలకు పీలేరు గ్రామ పంచాయతీ కార్యా లయంలో జరుగు మీటింగ్ పాల్గొంటారు. 12 గంటల నుండి పీలేరు తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటా రని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,జనసేననాయకులు, బిజెపినాయకులు, కార్యకర్తలు, టీడీపీ క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లు,గ్రామ కమిటీ అధ్యక్షులు, టిడిపి అనుబంధ విభాగాల అధ్యక్షులు, టిడిపి శ్రేణులు పాల్గొని జయప్రదం చేయలని కోరారు.

ప్రతిప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పవు :ఎంఈవోలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోనే జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేసిన బింగు సూర్యనారాయణ పదవి విరమణ చేశారు. ఈసభలో మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య, విశ్రాంతి లు ఎంఈఓ ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి సుబ్బారెడ్డి హాజరయ్యారు. సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్రెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగానికి పదవి విరమణాన్ని జాయినింగ్ రోజు నమోదు చేస్తారని వారికి పదవి విరమణ బదిలీలు తప్పవన్నారు. అందులో భాగంగానే బ్రహ్మంగారి మఠం మండలం నరసన్న పల్లె గ్రామానికి చెందిన బింగు సూర్యనారాయణ తను ఉపాధ్యాయునిగా ఎన్నో పాఠశాలలో పనిచేసే జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పదవి విరమణ చేపట్టడం సంతోషంగా ఉందని తన్ను ఎన్నో విద్యాసంస్థలను విద్యార్థులకు విద్యాబోధనలో నేర్పించి ఈరోజు పదవి విరమణ పొందడం కొంత బాధాకరంగా ఉందని అయితే ప్రభుత్వం లో పనిచేసే ఉద్యోగస్తునికి ఇలాంటి సర్వసాధారణమైన అని మంచి ఉపాధ్యాయినిగా మంచి పేరు పకీర్తనలు సాధించాలని వారి తల్లిదండ్రులు చేసిన పుణ్యం వల్లనే ఆయన బ్రహ్మంగారి సన్నిధిలో పదవి విరమణ పొందడం అభినందనీయమన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై వెళ్లిన విజయ కుమారి మాట్లాడుతూ పదవి ఉన్న పొందిన సూర్యనారాయణ తను విధుల్లో తో పాటు విద్యార్థులు కూడా చక్కటి విద్యా బోధనలకు బోధించి మంచి సందేశాలను అందించేవాడన్నారు. అనంతరం తోటి ఉపాధ్యాయులు పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుని గురించి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయనను పూలమాలలతో చాలాలతో సత్కరించారు.

ఈ సమావేశానికి ఏదో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ నారాయణ, పాఠశాల గణితం ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, నారాయణ స్వామి, శ్రీధర్, గాయత్రి, ప్రమీల, ప్రసన్న, నిర్మల, సంపూర్ణ, పుల్లయ్య, ఓబులేసు, పాఠశాల సిబ్బంది పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుని బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో లిఫ్ట్‌ను ప్రారంభించిన చైర్మెన్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు కొత్తగా ఏర్పాటుచేసిన లిఫ్ట్‌ను మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మీదేవి, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ఎక్స్ అఫిషియో మెంబర్, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌లు కలిసి ప్రారంభించారు. ఈ లిఫ్ట్ ప్రజలకు, అధికారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం ప్రొద్దుటూరు పురపాలక సంఘ సాధారణ సమావేశం నందు ఎక్స్ అఫిషియో మెంబర్‌లో హోదాలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కేసి.కెనాల్ ఆయకట్టు రైతులకు శుభవార్త



విశాలాంధ్ర - మైదుకూరు : రైతులు ఇప్పటికే ఈ ప్రాంతములో వర్షాలు లేక ఈ వ్యవసాయ సంవత్సరం ఐనా పైరు పెట్టుకోగలమా లేదా అని నిరాశతో ఉన్న రైతులకు,సకాలంలో పైరు పండించు కొనుటకు వీలుగా మన శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆగస్టు 2వ తేదీ ఉదయం 9.30 గంటలకు రాజోలి జలాశయం వద్ద మైదుకూరు, మరియు చాపాడు కాలువలకు స్లు ఇస్ లు ఎత్తి కాలువలకు సాగునీళ్లు వదలనున్నారు.ఇప్పటికే రాజోలి జలాశయం పైన 2.98 టి.ఎమ్.సి లతో గత ప్రభుత్వాలు ఆనకట్ట నిర్మించదలచి విఫలమైన విషయం రైతులందరికీ తెలిసిన విషయమే, మన శాసనసభ్యులు ఇప్పటికే రాజోలి జలాశయం ఏదైతే ఉందో ఆ భూభాగం కర్నూలు జిల్లా భూభాగం లో ఉండడం మూలంగా నిర్మాణ పనులు పర్యవేక్షించడం గాని, నిర్మాణానికి ప్రభుత్వ పరంగా ఒత్తిడి తేవడం గాని వీలవ్వదు అన్న కారణంగా సదరు జలాశయం భూభాగాన్ని కడప జిల్లా పరిధిలోకి తేవడానికి ప్రయత్నాలు మొదలు పెట్టిన విషయం రైతులకు తెలిసిన విషయమే. త్వరలో సాధించి భవిష్యత్తులో రైతులకు రెండవ పంట స్థిరీకరణకై ఆనకట్ట నిర్మాణంలో అత్యంత శ్రద్ధ కనపరుస్తున్న మన శాసనసభ్యులు విజయం సాధించాలని కోరదమైనది.పై కార్యక్రమంలో ముఖ్యమైన నాయకులు పాల్గొనాలని తెలియ చేశారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర - వల్లూరు : నూతనంగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ పీఎం శ్రీ మోడల్ జూనియర్ కాలేజ్ ఫ్రెషర్స్ డే వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు. వల్లూరు మండలం గంగాయపల్లి పీఎం శ్రీ ఏపీ మోడల్ జూనియర్ కాలేజీలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఎంపీడీవో భాస్కర్ , ఎంఈఓ టు పుత్త విజయ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకొని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని, అలాగే పోటీ ప్రపంచంలో విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే చదివిన చదువుకు సార్థకం ఉంటుందన్నారు. అలాగే విద్యార్థులు క్రీడా,సాంస్కృతిక, కార్యక్రమాల్లో కూడా సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం సురేష్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం చొరవ చూపాలి

ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు అంకం శివారెడ్డి డిమాండ్

విశాలాంధ్ర - సుండుపల్లె : విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని ఎస్‌టీయూ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు అంకం శివారెడ్డి డిమాండ్ చేశారు.మండలం రాయవరం మడితాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్టియు సభ్యత్వ నమోదు, సమస్యల సేకరణ కార్య క్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా ఎస్టీయూ అధ్యక్షులు అంకం శివారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు గత ప్రభుత్వంలో రావాల్సిన బకాయిలైన పెన్షన్ బెనిఫిట్స్, పిఎఫ్ ఫైనల్ పేమెంట్స్, తాత్కాలిక లోన్లు, ఏపీ జి ఎల్ ఐ ఫైనల్ పేమెంట్స్, తాత్కాలిక లోన్లు, సరెండర్ లీవ్ తదితర బకాయిలు ఇప్పటికీ రాక ఉపాధ్యాయులు ఆర్థికంగా చిన్న భిన్నం అయ్యి వడ్డీలకు తీసుకొని ఇబ్బంది పడుతున్నారు. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులకు అండగా నిలవాలని ఇబ్బందికరంగా మారిన యాప్స్ ను తొలగించాలని, తల్లికి వందనం ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకే అందించాలని, అర్ధాంతరంగా ఆగిపోయిన నాడు నేడు కార్యక్రమం గుత్తేదారులకు అప్పగించి పూర్తి చేయించాలని, ప్రస్తుతం పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని 30 శాతం ఐర్ ప్రకటించి ఆదుకోవాలని 117 రద్దు చేయాలని కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవీంద్రనాద్ రెడ్డి,కార్యదర్శులు ఇస్మాయిల్ రాష్ట్ర మైనారిటీ కో కన్వీనర్ అరిఫుల్లా జిల్లా మైనార్టీ కన్వీనర్ మన్సూర్ భాష, సిపిఎస్ కన్వీనర్ అంజద్ భాష,గణపతి, అజీజుర్ రెహ్మాన్,వెంకటరమణ నాయక్,నాగరాజ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతు మృతిపై విచారణ చేపట్టిన వైద్య సిబ్బంది

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం శేఖ రాజు పల్లె గ్రామపంచాయతీ బ్రాహ్మణ పల్లెకు చెందిన కౌలు రైతు ఏటూరి పిచ్చయ్య(57) మృతి పై బుధవారం మాధవరం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది మృతుని కుటుంబానికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతి చెందిన పిచ్చయ్య జూలై 27వ తేదీన పొలం పనుల నిమిత్త ఉదయాన్నే వెళ్లి నట్లు వారి కుటుంబ సభ్యులు తెలియజేశారని వైద్య సిబ్బంది తెలియజేశారు. పొలంలో కలుపు మొక్కలు తీస్తుండగా తేలుకాటుకు గురికాక చికిత్స నిమిత్తం ఒంటిమిట్ట ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వెళ్లారని పెరిగిన వైద్య సేవ నిమిత్తం అదే రోజు కడప రిమ్స్ కు తరలించినట్లు వారి కుటుంబ సభ్యులు తెలియజేసినట్లు వైద్య సిబ్బంది తెలియజేశారు. 3 రోజులు వైద్య చికిత్సలు తీసుకుంటూ జూలై 30 తేదీన ఉదయం కడప రిమ్స్ లో చనిపోయినట్లు మా విచారణలో తేలిందని డాక్టర్ శివ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రీజినల్ డైరెక్టర్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్‌గా బాధ్యతలు చేపట్టనున్న డాక్టర్ వై.శ్రీనివాసులు

విశాలాంధ్ర-కడప : కడప రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ జోన్.. 4 గా డాక్టర్ వై.శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టనున్నారు. రీజనల్ డైరెక్టర్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ జోన్ 4 గా పనిచేస్తున్న డాక్టర్ జి రత్నకుమారి జులై 31 న పదవీ విరమణ పొందారు.. దీంతో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ (ఎఫ్.ఏ.సి) డాక్టర్ పద్మావతి ఆదేశాల మేరకు రత్నకుమారి వద్ద నుండి శ్రీనివాసులు ఆర్.డి.హెచ్. ఎస్.. జోన్ .4 గా తాత్కాలికంగా ఫుల్ అడిషనల్ ఛార్జ్ బాధ్యతలు స్వీకరించారు.

నూతన జిల్లా కలెక్టర్ కలిసిన ఏపీ హంస నాయకులు

విశాలాంధ్ర -కడప : కడప జిల్లా నూతన కలెక్టర్ గా విచ్చేసిన శివ శంకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఏపీ హంస కడప జిల్లా ప్రెసిడెంట్ బి.రాజరత్నం, కార్యదర్శి చంద్రమౌళి, ట్రెజరర్ జయప్రకాష్, వైస్ ప్రెసిడెంట్లు జయకుమార్, సీనియర్ అసిస్టెంట్ సుధీర్ కుమార్, రాజశేఖరాచారి, రాధిక మరియు కడప సిటీ యూనియన్ సభ్యులు షణ్ముఖం, శ్రీనివాసులు, ఇంతియాజ్, షఫీ ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

ఉదయం ఐదు గంటలకి పింఛన్లు పంపిణీ చేయాలి - ఎంపీడీవో

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని 13 గ్రామపంచాయతీ లో ఐదు గంటలకే గ్రామాలలో ఉండాలని పింఛన్ దారులకు ఉదయం 5:30 నుంచి పెంచనిదారులకు పింఛను పంపిణీ చేయాలని ఎంపీడీవో ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వర్ ఒకటో తేదీ రెండో తేదీ మధ్యాహ్నం వరకు పనిచేస్తుందని పింఛన్ లబ్ధిదారులు ఒకటో తేదీ లేదా రెండో తేదీ మధ్యాహ్నం లోపు అందుబాటులో ఉండి పింఛన్లు పొందాలన్నారు. రెండవ తేదీ మధ్యాహ్నం నుంచి పింఛన్లు పంపిణీ చేసే సర్వర్ పని చేయదని ఆయన తెలిపారు. సచివాలయ సిబ్బంది పింఛన్ దారులకు సకాలంలో పింఛన్లు అందజేయాలని వారికి ఆయన సూచించారు.

మాస శివరాత్రి రోజున శివ పార్వతుల కళ్యాణం, రుద్రహోమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో మాస శివరాత్రి రోజున ఉదయం రుద్ర హోమం, సాయంత్రం శివ పార్వతుల కళ్యానం, ఆరుద్ర నక్షత్రం రోజున మృత్యుంజయ హోమాలు నిర్వహించడం జరుగుతుందని చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, ఈవో అండ్ సహాయ కమీషనర్ శంకర్‌బాలాజిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఆషాఢ మాస చివరి శుక్రవారం ఒకే సారి రావడం జరిగిందని కావున ప్రాత: కాలము నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు జరుగుచూ అద్భుతంగా అమ్మవారికి విశేష అలంకారము ఉదయం 6గంటలకు గణపతి నవగ్రహ మృత్యుంజయ రుద్ర మహాహోమములు, సాయంత్రం 5గంటలకు శివ పార్వతుల కళ్యాణంలు జరుగుతాయని అన్నారు. మాస శివరాత్రి రోజున రుద్రహోమం, సాయంత్రం శివపార్వతుల కళ్యాణం, ఆరుద్రనక్షత్రం శివుని నక్షత్రం కావున ఆ రోజున మృత్యుంజయ హోమములు దేవాలయం నందు జరుగుతున్నాయి అని విశేశంగా ఈ రెండు కలిసి రావడం చాలా అరుదు అని కొన్ని సంవత్సరాలకు ఒకసారి వచ్చేటువంటిది కావున యావన్మంది భక్తులు ఈ హోమములను చేయించుకొని స్వామి అమ్మవార్ల అనుగ్రహములకు పాత్రులు కావలసినదిగా కోరారు. ఆసక్తి ఉన్న భక్తులు ఈ హోమములు చేయించుకొనుటకు ఆలయ కార్యాలయంలో సంప్రదించవలసిందిగా కోరారు.

పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజుపాళెం వాస్తవ్యులైన గుత్తి దస్తగిరి చాగలమర్రి మండలంలోని గొడిగెనూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ సందర్భంగా ఈ కార్యక్రమానికి చాగలమర్రిలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం అని, అనంతరం ఆయన చేసిన సేవలను కొనిఆడారు. ఈ కార్యక్రమంలో రాజుపాళెం మండలం మాజీ జడ్పీటీసీ గుత్తి మంజుల, తేదేపా నాయకులు, మండల ప్రజా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బద్వేల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు రూరల్ పోలీస్ స్టేషన్లను బుధవారం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆకస్మిక తనిఖీ చేశా రు. పోలీస్ స్టేషన్లోని రికార్డులను పరిశీలించి, నూతనంగా అమల్లోకి వచ్చిన భారతీయ న్యా య సంహితపై అవ గాహన పెంపొందించుకోవాలని పోలీ స్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఫిర్యాదు దారుల తో గౌరవంగా మాట్లాడి సమస్యలు తెలుసుకోవాల న్నారు. ప్రజా ఫిర్యాదు లపై తక్షణమే స్పందించాలని ఎస్పీ పోలీసుల ను ఆదేశించారు.

నేటి తరానికి జంప కృష్ణకిశోర్ ఆదర్శప్రాయులు

విశాలాంధ్ర- పులివెందుల: మరణంలోనూ జీవిస్తున్న.. అవయవ దాత,శరీర దాత ,సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు పరితపించే గొప్ప సంఘసంస్కర్త జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక సభ్యులు జాతీయ ప్రధాన కార్యదర్శి కృష్ణ కిషోర్ నేటి తరానికి ఆదర్శప్రాయులని, మరణించినప్పటీ సమాజానికి సేవలం దిస్తున్న కీ.శే,జంపా కృష్ణ కిషోర్ అని పట్టణంలోని ఇస్లాంపురం జిల్లా పరిషత్తు ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సుధాకర్ రెడ్డి'కొని యాడారు. బుదవారం ఇస్లాంపురం పులివెందుల జిల్లా పరిషత్తు ఉర్దూ ఉన్నత పాఠశాల నందు జన విజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి పి.సనావుల్లా ఏర్పాటు చేసిన 'జంపా కృష్ణ కిషోర్' ప్రథమ వర్థంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభ నందు పాల్గొని మాట్లాడుతూ.. మనిషికి మానవత్వం కరువైపోతున్న నేటి సమాజంలో మానవ సేవే మాధవ సేవ అని నమ్మి ,ఉత్తమ పౌర సమాజం కోసం తను నమ్మిన సిద్ధాంతాల కోసం జన విజ్ఞాన వేదిక ద్వారా ఎన్నో వందలాది చైతన్య, అవగాహన సదస్సులు నిర్వహించి తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన గొప్ప సంఘసంస్కర్త జంపాను.. ఇలాంటి మహనీ యులను విద్యార్థులు, ఉపా ధ్యాయులు, ప్రజలందరూ ఆదర్శంగా తీసుకొని జీవించాల న్నారు.. తనలాగే ప్రతి ఒక్కరూ తమ మరణానంతరం ఎందుకు పనికిరాకుండా పోయే దేహాన్ని, అవయవాలను వృధా కాకుండా మరొకరికి ఉపయోగపడేలా అవయవ దానం, శరీర దానం చేయాలని పిలుపునిచ్చారు. విజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి పి.సనావుల్లా మాట్లా డుతూ జెవివి సంస్థ వ్యవస్థాపక సభ్యులలో తనతో పాటు జపాటు ఎన్నో కార్యక్రమాలు పాల్గొన్నారని తన తుది శ్వాస వరకు సంస్థ కోసం పనిచేశారని కొనియాడారు. తన మరణం తరువాత తన శరీరాన్ని బావి వైద్యులు కోసం మెడికల్ కాలేజ్ విద్యార్థులకి ఉపయోగ పడాలని కోరుకు న్నారని అదేవిదంగా వారి 'పార్థీవ దేహాన్ని' సిద్ధార్థ మెడికల్ కాలేజ్‌కు అందచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ లతీఫ్, యూనస్, ప్రహ్లాద, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థలో గుసగుసలు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థలో పనిచేస్తున్న రెగ్యులర్ సిబ్బంది తమకు సీనియారిటీ ప్రకారం పదవులు అందుతాయో లేదో అన్న గుసగుసలు నగరపాలక సంస్థలో వినబడుతున్నాయి. ఇక్కడ పనిచేస్తున్న రెగ్యులర్ సిబ్బందికి సీనియారిటీ ప్రకారం పదవులందుతాయన్న కోరిక నెరవేరలేదు.గత ప్రభుత్వంలో సచివాలయాలలో పనిచేస్తున్నటువంటి వారికి ప్రాధాన్యత ఇవ్వడంతో నగరపాలక సంస్థలో కొన్ని సంవత్సరాలగా పని చేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులకు పదోన్నతులు దక్కలేదు. ఈ ప్రభుత్వం లోనైనా తమకు న్యాయం జరగక పోదా అని వారు ఎదురుచూస్తున్నారు. 2019-24 మధ్య రెగ్యులర్ ఉద్యోగులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ సచ్చావాలయ ఉద్యోగులకు ప్రాధాన్యత ఇస్తూ కీలక స్థానాల్లో వారినే నియమించారు . కడప నగరపాలక సంస్థలో గతంలో ఎన్నడూ లేని విధంగా సీనియర్లను పక్కనపెట్టి అన్ని విభాగాలలో సచివాలయ సిబ్బందితో నింపి పరిపాలన సాగించారని గుసగుసలాడుకుంటున్నారు. చేసేదేమీ లేక ఎంత సీనియారిటీ ఉన్న నోరు మేద పకుండా ఇచ్చిన పనిని చేసుకుంటూ వచ్చారు. అయితే ప్రభుత్వం మారింది గతంలో ఉన్న అధికారులు మారారు ఇప్పటికైనా మాకు సీనియారిటీ ప్రకారం పదవులు అందుతాయో లేదో అన్న అనుమానంతో గుసగుసలాడుతున్నారు. కొన్ని విభాగాలలో పనిచేస్తున్న సిబ్బందిపై ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అప్పటి అధికారి వారిని కొనసాగిస్తూ వచ్చారు. రెవిన్యూ విభాగంలో భాకరాపేట అంగడి వీధి సచివాలయంలో పనిచేస్తున్న ఒకరిని విధుల నుండి తప్పించటం జరిగిందని పలువురు గుసగుసలాడుకుం టున్నారు. శానిటేషన్ విభాగంలో ఎంతో అనుభవం, సీనియారిటీ ఉన్న అధికారులను పక్కనపెట్టి కీలకమైన బాధ్యతలు సచివాలయం నుండి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడంతో సీనియారిటీ అనుభవం ఉన్న అధికారులకు ప్రాధాన్యత వస్తుందా లేదా అన్న గుసగుసలు వినపడుతున్నాయి.

హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు

అదే కేసులో మరొక వ్యక్తిపై మరో ఏడేళ్ల జైలు..రూ. 4 వేల అపరాధం

మదనపల్లె రెండవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి అబ్రహం సంచలన తీర్పు

విశాలాంధ్ర - మదనపల్లి : కేరళ రాష్ట్ర కార్మికున్ని కత్తితో పొడచి హత్య చేసి, అడ్డొచ్చిన మరొక వ్యక్తిని కత్తితో దాడి చేసిన గాయపరచిన కేసులో నిందితునికి మదనపల్లె రెండవ అదనపు జిల్లా జడ్జి బందెల అబ్రహాం జీవిత ఖైదు విధిస్తూ బుధవారం సంచలన తీర్పు చెప్పారు. ఏపీపీ జయ నారాయణరెడ్డి, టూ టౌన్ సీఐ యువరాజ్, ఎస్ఐ వెంకట సుబ్బయ్యలు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లి పట్టణం, భాగ్యలక్ష్మి రైస్ మిల్లు ఆవరణలో తయారు చేస్తున్న టైర్ల రిబెట్ట్ కంపెనీలో పని చేయడానికి వచ్చిన కేరళ రాష్ట్రం, త్రిసూర్ జిల్లా, మడెకేరా గ్రామానికి చెందిన మణికంఠ ను అతి దారుణంగా పొడిచి మరో వ్యక్తి పై కత్తితో దాడి చేసి హత్యా యత్నానికి పాల్పడ్డ నిందితుడు చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని చౌడేపల్లి మండలం, గోసుల కురపల్లి కు చెందిన వంకర సుబ్రహ్మణ్యం (36) కార్మికుడు మణికంఠన్, మరో వ్యక్తి రాజేష్ ను 2016 ఆగస్టు 8 రాత్రి ఏడు గంటలకు వంకర సుబ్రహ్మణ్యం కత్తితో పొడిచి గాయపరిచాడు. ఈ ఘటనలో మణికంఠం అక్కడి కక్కడే దుర్మరణం చెందగా, రాజేష్ ప్రాణాపాయ స్థితికి చేరుకోవడంతో అతన్ని స్థానిక ప్రభుత్వా సుపత్రికి తరలించారు. ఈ ఘటనపై అప్పటి రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు పూర్వాపరాలను విచారించిన మదనపల్లె రెండవ ఏడిజే న్యాయమూర్తి బందెల అబ్రహం నేరం రుజువు కావడంతో నిందితుడు వంకర సుబ్రహ్మణ్యం కు జీవిత ఖైదు, మరొక వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడి నందుకు మరో ఏడేళ్ల జైలు, రూ. నాలుగు వేల రూపాయల అపరాధం విధిస్తూ మదనపల్లె రెండవ జిల్లా జడ్జి కోర్టు న్యాయమూర్తి బందెల అబ్రహం సంచలన తీర్పు చెప్పారు. నిందితున్ని మదనపల్లి రెండవ పట్టణ ఏ ఎస్ ఐ రమణ, హెడ్ కానిస్టేబుల్ రామమూర్తి, కోర్టు కానిస్టేబుల్ రుసేంద్ర, నరసింహులు నిందితున్ని స్థానిక సబ్ జైలుకు తరలించారు.

గురుకుల విద్యాలయాల ఉపాధ్యాయునికి నివాళులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గండి క్షేత్రం, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం ఉపాధ్యాయుడు కోలా రమణ గారి భౌతకకాయానికి రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి, టీటీడీ మాజీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు నివాళులు అర్పించారు. పట్టణంలోని కొత్తపేట రామాపురంలోని ఆయన నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే పట్టణంలోని యస్ ఎన్ కాలనీ సుబ్బారెడ్డి వీదిలో నివాసం వుండే టైల్స్ షాప్ యజమాని పసుపులేటి నారాయణ(రాజ) మృతిచెందిన విషయం తెలుసుకొని ప్రసాద్ బాబు అక్కడికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.

తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాయచోటి: పుట్టిన పిల్లలకు తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను తెలిపే పోస్టర్ను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర బుధవారం మధ్యాహ్నం రాయచోటి కలెక్టరేట్లోని తన ఛాంబర్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ బిడ్డ జన్మించిన మొదటి గంటలోనే తల్లి యొక్క పసుపు రంగులోని పాలు అమృతం లాంటివని, వీటి ద్వారా బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు అందుతాయి అన్నారు. పుట్టిన పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కర మని, వీటికి ప్రత్యామ్నాయం లేదని అందరూ గుర్తించాలన్నారు. పుట్టిన పిల్లల సంపూర్ణ మానసిక వికాసం కేవలం తల్లి పాలతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండయ్య, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

వాకీ టాకీలు వాడుతున్న శానిటరీ సెక్రటరీలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థలో పనిచేస్తున్న హెల్త్ శానిటరీ సెక్రటరీల కు పరిపాలన సౌలభ్యం కొరకు ప్రతి ఒక్కరికి పరిపా లన సౌలభ్యం కొరకు అందజేసిన విషయం తెలిసిందే. ప్రస్తు తం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎం. చంద్రశేఖర్ శానిటరీ సెక్రటరీలు వాకి టాకీలు వాడుతున్నట్లు బుధవారం తెలియజేశారు. వాకి టాకీల వల్ల పరిపాలన సులువుగా ఉంటుందని వాటిని వాడడం వల్ల ఎక్కడ ఏ ఒక్క చిన్న ఫిర్యాదు అందిన వెంటనే స్పంది స్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అటు ప్రజలకు ఇటు అధికారులకు సులభంగా ఉందన్నారు.

ఖనిజ సంపద దోపిడీ !

- మాలేపాడు నుండి ప్రొద్దుటూరుకు రాత్రి సమయాల్లో రవాణా
- తువ్వమట్టి రూ.2500, ఎర్రమట్టి రూ.1200



విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని మాలేపాడు గ్రామ శివారు ప్రాంతంలో గల ప్రభుత్వ భంజరు భూమి నుండి కొందరు అక్రమార్కులు ఖనిజ సంపదను అడ్డంగా దోచుకుంటున్న వైనం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ భూమిలోని తువ్వమట్టి, ఎర్రమట్టిలను టిప్పర్ల ద్వారా ప్రొద్దుటూరు ప్రాంతానికి రాత్రి సమయాలలో తరలించడం జరుగుతోంది. ఈ దందాను కొందరు కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. హిటాచ్ యంత్రంతో టిప్పర్లకు మట్టిని లోడు చేసేందుకు రూ.500లు, తువ్వమట్టికి రూ.2500లు ఎర్రమట్టికి రూ.1200లు వంతున వసూలు చేసుకుంటున్నట్లు తెలిసింది. ప్రొద్దుటూరు ప్రాంతంలో ఈ మట్టికి డిమాండ్ ఉండడంతో రాత్రి సమయాల్లో యధేచ్ఛగా రవాణా చేస్తున్నట్లు సమాచారం.

నిఘా ఉంచుతాం - డిప్యూటీ తాహసీల్దార్ తేజశ్వి:

మాలేపాడు ప్రాంతంలో మట్టి రవాణాపై తమకు ఫిర్యాదులు అందాయని సంబంధిత వీఆర్ఓ, వీఆర్ఏలను అప్రమత్తం చేసి ఆ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందని మండల డిప్యూటీ తాహసీల్దా ర్ తేజశ్వి పేర్కొన్నారు. అయితే రాత్రి సమయాల్లో మాత్రమే ఈ దందా కొనసాగుతున్న విషయాన్ని ప్రస్తావించగా వీఆర్ఓ, వీఆర్ఏలకు రాత్రి సమయాల్లో కూడా విధులు అప్పగిస్తామన్నారు. మట్టి అక్రమ రవాణా జరుగకుండా గట్టి చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
కడపజిల్లా: కడప సిటీ, ఒంటిమిట్ట, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, కలసపాడు , ఖాజీపేట
అన్నమయ్యజిల్లా: రాయచోటి రూరల్, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేల్, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, సంబేపల్లి, బి.కొత్తకోట, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 9985589444